# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | ఆదివారం, 23 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 340 | పేజీలు 08 | వెల : 6/-


## జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపు

**తెలంగాణ ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్ గ్లోబల్ సిటీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి , తెలంగాణ ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. బొగ్గు వేలంపై బీఆర్ఎస్ నేతలు మొ స లి కన్నీరు కారుస్తున్నారని, వారి వల్లే బొగ్గు వే లం చట్టం వచ్చిందని చె ప్పారు. బొగ్గు వేలం ఆ పితే ఇల్లందు, సత్తుపల్లి గనులు ఎందుకు పో యాయని ప్రశ్నించారు. సింగరేణికి నష్టం జరిగేలా తమ సొంత వారికీ గనులు వచ్చేలా బీఆర్ఎస్ అధిష్ఠానం వ్యవహరించిందని ధ్వజ మెత్తారు. అంతర్గత వనరులు సమీకరించుకుని తా ము రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. శనివారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో కేం ద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అ ధ్యక్షతన జరిగిన కేంద్ర బడ్జెట్ సన్నాహాక సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకాల్లో కొంత వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆ యా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా నిధు లు ఉపయోగించుకునే అవకాశం ఇవ్వాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు బ డ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సమాజంలో అసమానతలు తగ్గించేందుకు సమ్మిళిత అభివృద్ధి చేయాలని కోరారు. సెస్, సర్ ఛార్జ పన్నులు పది శాతం మించకుండా చేయాలన్నారు. రాష్ట్రాల నికర రుణపరిమితి సీలింగ్ ముందుగానే చెపితే దానికి అనుగుణంగా బడ్జెట్ పెట్టుకుంటామని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు ఉండాలని కోరారు. కేంద్ర ప్రాయోజిత పథకాల కింద గత ఏడాది తెలంగాణకు 1.4 శాతమే నిధులు వచ్చాయని తెలిపారు. ఉపాధి హామీ నిధులు ఆస్తుల సృష్టి పనులకు వినియోగించేలా అనుమతులు ఇవ్వాలని కోరారు.

మిగతా 7లో..

## నరకానికి తలపిస్తున్న ప్రైవేటు

- తెలంగాణ ప్రభుత్వ గురుకుల విద్యాలయాల విద్యార్థులు, రైతుల వెళ్లే దారికి అడ్డంగా బారికేట్లు,సెక్యూరిటీ సిబ్బంది
- గతంలో కేబీఆర్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం కొనుగోలు చేసి వేసుకున్న రోడ్డు కబ్జా?
- సుమారు 180 ఎకరాల ప్రభుత్వ ప్రైవేటు పట్టా భూములను కొనుగోలు చేసిన మానేపల్లి కుటుంబం?
- మరి వారి భూములలో వెళ్లే రోడ్డు దారేది?
- ప్రభుత్వ గురుకులాల సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు వెళ్లే దారి లేక అగచాట్లు?
- కోట్ల రూపాయల ఆదాయం పొందుతున్న యాజమాన్యం రోడ్లు వేయలేరా?
- రోడ్లపై వదులుతున్న డ్రైనేజీ నీళ్లు ఇబ్బందులలో పంట పొలాలు, కాలినడక రైతులు?
- ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన దళిత సంఘాల నాయకులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

# స్వర్ణగిరి దేవాలయ రహదారి









టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మైనార్టీ విద్యార్థులకు గురుకులాలు వరంగా మారాయి. 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యాభ్యసించే విద్యార్థులకు కార్పొరేటర్ స్థాయిలో ఉచితంగా నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుంది. ఈ గురుకులాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు చదువుతోపాటు పలు అంశాలలో రాణిస్తూ కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థలకు సవాల్ విసిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థిపై రూ. 1.50వేల ను ఖర్చుచేసి నాణ్యమైన విద్యను అందిస్తుంది. భువనగిరి పట్టణం మున్సిపల్ పరిధిలోని పగిడిపల్లి పరిధిలోని కేబీఆర్ ఇంజనీరింగ్ కళాశాల భవనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అద్దె ప్రాతిపదికన తీసుకొని మైనార్టీ విద్యాసంస్థలను కొనసాగిస్తుంది. అందులో 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రభుత్వం సుమారు 500 మంది విద్యార్థులకు నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్యాబోధన అందిస్తుంది. అందులో 80% మైనార్టీ విద్యార్థులు గాక 20 శాతం నాన్ మైనార్టీ విద్యార్థులు గత 10 సంవత్సరాలుగా విద్య అభ్యసిస్తున్నారు. ఈ గురుకుల విద్యాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని యాదాద్రి భువనగిరి,

మిగతా 8లో..

# జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ !

**కేంద్ర ప్రభుత్వ యోచన**

**కొన్నింటిపై టాక్స్ తగ్గింపు**

**53వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయం**



న్యూఢిల్లీ : పెట్రోలు, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే విషయం ఆలోచిస్తున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. పన్ను రేటు ఎంత ఉండాలనేది రాష్ట్రాలు సూచిస్తే , దీనిపై ముందుకెళ్తామని ఆమె తెలిపారు. జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ తీసుకురావడాన్ని చాలా రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్న తరుణంలో కేంద్ర ఆర్థిక మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్టీ కౌన్సిల్ 53వ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గోవా, మేఘాలయ ముఖ్య మంత్రులు, మధ్యప్రదేశ్, బీహార్, హర్యానా ఉప ముఖ్యమంత్రులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఆర్థిక మంత్రులు పయ్యావుల కేశవ్, భట్టి విక్రమార్క, వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు, ఆర్థిక కార్యదర్శులు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉ న్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి విలేకరులతో మాట్లాడారు. జీఎస్టీ కిందికి ఇంధన వనరులను తీసుకొస్తే తాము మరింతగా నష్టపోతామని, చీటికి మాటికీ కేంద్రంపై ఆధారపడాల్సి వస్తుందనేది రాష్ట్రాల వాదన. ఈ విషయంలో జిఎస్టీ చట్టానికి సవరణ అవసరం లేదని సీతారామన్ అన్నారు. రేట్ల హేతుబద్ధీకరణపై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ (జిఒఎం) ఆగస్టులో నిర్వహించే జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో ప్రజెంటేషన్ ఇవ్వనుందని అన్నారు. వడ్డీ లేని కాపెక్స్ రుణాన్ని మరింత పెంచాలని రాష్ట్రాలు కోరాయని, మధ్యంతర బడ్జెట్‌లో దీనిని రూ.1.30 లక్షల కోట్లకు పెంచినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. కొన్నింటిపై పన్ను రేట్లు స్వల్పంగా తగ్గించారు. మరికొన్నింటికి మినహాయింపు ఇచ్చారు. జీఎస్టీ కౌన్సిల్‌లో ఎజెండాలో చాలా అంశాలు ఉన్నాయని, సమయాభావం కారణంగా కొన్నింటిని చర్చించలేకపోయామని ఆర్థిక మంత్రి చెప్పారు. వచ్చే 54వ జీఎస్టీ సమావేశం ఆగష్టులో జరగనుందని తెలిపారు. అప్పుడు మిగిలిన ఎజెండాపై చర్చిస్తామని అన్నారు. సెక్షన్ 73 కింద కేసులకు వడ్డీ, పెనాల్టీని మాఫీ చేయాలని కౌన్సిల్ సిఫార్సు చేసిందని పేర్కొన్నారు. 2017-18, 2018-19, 2019-20కి సంబంధించి డిమాండ్ నోటీసుల కోసం 2025 మార్చి 31లోపు పన్ను చెల్లిస్తే వడ్డీ, జరిమానా మినహాయించబడుతుందని తెలిపారు. జీఎస్టీపై ట్రిబునళ్లు, కోర్టుకు వెళ్లే ట్రాన్సాక్షన్ పరిమితి పెంచుతూ నిర్ణయం తీసు కున్నట్లు చెప్పారు. అలాగే వ్యాపారులు జరిమానా చెల్లించడంలో ఆలస్యమైతే, దానిపైన వడ్డీ కూడా చెల్లించాల్సి ఉందని, దీన్ని ఎత్తేయాలని జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో సభ్యుల నుంచి ప్రతిపాదనలు వచ్చాయన్నారు. అప్పీలు దాఖలు చేసేందుకు హైకోర్టుకు రూ. 1 కోటి, సుప్రీంకోర్టుకు రూ. 2 కోట్ల

మిగతా 8లో..

# శంషాబాద్‌లో హెల్త్ హబ్!

**విమానాశ్రయం వద్ద 500-1000 ఎకరాల్లో ఏర్పాటు**

**ప్రపంచం నలుమూలల నుంచి వచ్చేవారికి**

**అన్ని రకాల వ్యాధుల చికిత్సకు భరోసా**

**ప్రపంచ స్థాయి ఆస్పత్రులకు హబ్‌లో చోటు**

**బసవతారకం ఆస్పత్రికీ అందులో అవకాశం**

**అభివృద్ధిలో బాబుతో పోటీపడే చాన్స్ వచ్చింది**

**ఇక 12 కాదు 18 గంటలు పని చేయాల్సిందే**

**తెలుగు రాష్ట్రాలు అందరికీ ఆదర్శం కావాలి**

**బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వ్యవస్థాపక దినోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రపంచ నలు మూలల నుంచి ఎవరైనా హైదరాబాద్‌కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు అందుతాయనే భరోసా కల్పించే విధంగా హైదరాబాద్‌లో హెల్త్ టూరిజం హబ్‌ను ఏర్పాటు చేయాలని తమ ప్రభుత్వం ఆలోచిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. శంషాబాద్ విమానాశ్రయం పరిసరాల్లో 500 నుంచి వెయ్యి ఎకరాల్లో అన్ని సదుపాయలతో ఈ హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. శనివారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి ఆడిటోరియంలో ఆస్పత్రి 24వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఆస్పత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలో అన్ని రకాల వ్యాధులకు వైద్యం అందించే విధంగా ఆధునిక సంపత్తితో హెల్త్ టూరిజం హబ్ ఉండే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఏ జబ్బుకైనా హైదరాబాద్ వెళ్లితే వైద్యం దొరుకుతుందనే నమ్మకం కల్పించేలా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామన్నారు. ప్రపంచంలో పేరు గాంచిన వైద్య సంస్థలకు ఇక్కడ అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఇందులో బసవతారకం ఆసుపత్రికి కూడా కచ్చితంగా చోటు ఉంటుందని చెప్పారు. ఆటలో రాణించాలంటే నైపుణ్యం ఉన్న నాయకుడితో పోటీ పడటం అవసరమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు తనకు అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబుతో పోటీ పడి పని చేసే అవకాశం వచ్చిందని చెప్పారు. తాను ముఖ్యమంత్రిగా రోజుకు 12 గంటలు కష్టపడదామని సిద్ధమపడ్డానని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ఇక ఆయన లాగే 18 గంటలుకష్టపడాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఇక రాష్ట్రంలో మంత్రులు, అధికారులు కూడా 18 గంటలు పని చేయాల్సిందేనన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు ప్రపంచానికే ఆదర్శంగా తయారు కావాలన్నదే తమ ఆశయమని చెప్పారు.

### నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం: బాలకృష్ణ

పేదలకు వైద్య సేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆలోచనలు బసవతారకం ఆస్పత్రిలో అమలవుతున్న తీరు చూసి ఆయన ప్రతి ఒక్కరిని స్వర్గం నుంచి ఆశీర్వదిస్తారని రేవంత్‌రెడ్డి అన్నారు. ఆస్పత్రికి సంబంధించి ఎలాంటి సహకారం కావాలన్నా తమ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ తన కుటుంబానికి రాజకీయ, సంక్షేమ వారసత్వాన్ని ఇచ్చారని, ఆ కుటుంబంలోని మూడో తరం దీనిని మరింత

మిగతా 7లో..




జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
23-06-2023
2


## మినీ గురుకులాల్లో అడ్మిషన్లు

**దరఖాస్తుల గడువు పెంపు..జూలై 1 వరకు అవకాశం**

**రీజినల్ కో ఆర్డినేటర్ టి.సంపత్ కుమార్**

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



జిల్లాలోని కౌడిపల్లి, మెదక్ గిరిజన సంక్షేమ మినీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ గడువు జులై ఒకటి వరకు పెంచినట్లు ఆ సంస్థ ప్రాంతీయ సమన్వయకర్త సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటవ తరగతిలో కొత్త అడ్మిషన్లు, రెండవ తరగతి నుండి 5 వ తరగతి వరకు పరిమిత సంఖ్యలో గల ఖాళీల కోసం సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని సూచించారు. మెదక్, కౌడిపల్లి మండలాలకు చెందిన గిరిజన బాలికలు జనన, కుల, ఆదాయ, స్టడీ సర్టిఫికెట్లు తీసుకొని ఆయా పాఠశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సీబీఎస్ ఈ విధానంలో విద్యా బోధన ఉంటుందని, ఈ చక్కటి అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు

## మిషన్ భగీరథ సర్వే 97%పూర్తి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

రాబోవు రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో సర్వే పూర్తి చేయాలి,క్షేత్రస్థాయిలో సర్వే విధానాన్ని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలి,మిషన్ భగీరథ ఇంటింటా సర్వేపై ఎంపీడీవోలు ,ఎం.పీ ఓ మిషన్ భగీరథ అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించిన కలెక్టర్ జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ లపై ఇంటింటి సర్వేలో వేగం పెంచి సకాలంల పూర్తి చేయాలిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మెదక్ జిల్లా మిషన్ భగీరథ. నల్లా కనెక్షన్ల పై ఇంటింటా సర్వే నిర్వహణ తీరును సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ నల్లాల సర్వే మండలాల వారిగా ప్రణాళిక బద్ధంగా ఈ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు ప్రతి ఇంటికి అందాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాలు కలవని. తాగు సరఫరా లేని ఆవాసాలు, ప్రాంతాలు, ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటి సర్వేను ప్రారంభించిందని దీన్ని క్షేత్రస్థాయిలో నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తిచేసే దిశగా బాధ్యతగా పనిచేయాలన్నారు.ఈ గూగుల్ మీట్ లో జిల్లాపంచాయతీ అధికారి యాదయ్య, సంబంధిత ఎంపీడీవోలు, ఎంపిఓలు,మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు

## చేగుంట తాసిల్దార్ పై క్రమశిక్షణ చర్యలు

**అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

రెవిన్యూ అధికారులు సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు క్షేత్రస్థాయిలో తాసిల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చేగుంట, చిన్న శంకరంపేటతాసిల్దార్ కార్యాలయాలను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుఆకస్మికంగా పరిశీలించారు.చేగుంట తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్,డి.టి విధులకు హాజరు కాలేదని సిబ్బంది ద్వారా తెలుసుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.రెవిన్యూ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేస్తూ సమయపాలన, విధుల యందు క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. చిన్న శంకరంపేట తాసిల్దార్ కార్యాలయం పరిశీలించగా అధికారులు సిబ్బంది అందరూ విధులు క్రమశిక్షణగా నిర్వహించడంతో వారిని అభినందించారు. తాసిల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు సేవలు అందించాలని చెప్పారు.

## ప్రజాపాలన కేంద్రాలను ఉపయోగించుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు**

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



ఎన్నికల కోడ్ సందర్భంగా నిలిపివేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలు పునః ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు.శనివారం మెదక్ జిల్లాచేగుంట ఎంపీడీవో కార్యాలయంలో గల ప్రజాపాలన సేవా కేంద్రాలను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆగి పోయిన ప్రజాపాలన కేంద్రాలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రజాపాలన కేంద్రాలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో ఉన్న సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఈ ప్రజా పాలన సేవా కేంద్రాలలో గతంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులలో తప్పొప్పులు ఉన్నట్లయితే ఈ సేవా కేంద్రాల ద్వారా సరిదిద్దుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట చేగుంట మండల అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని ఆందోళన

**ఎంపీ అరవింద్ ఇల్లు ముట్టడికి యత్నించిన విద్యార్థి సంఘాల నాయకులు**

**నరేంద్ర మోడీ ఇప్పటివరకు స్పందించకపోవడం దుర్మార్గం.. నాయకుల ఆగ్రహం**

**విద్యార్థి సంఘాల నాయకుల అరెస్ట్... విడుదల**

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటి ముట్టడికి యత్నించిన విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని నరేంద్రమోడీ వెంటనే స్పందించాలని పి.డి.ఎస్. యూ జిల్లా అధ్యక్షుడు ఆర్. గౌతం కుమార్, ఏ ఐ పి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎంపీ అర వింద్ ఇల్లు ముట్టడి ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. అదేవిధంగా ఆందోళన కారులను అరెస్టు చేసి 3వ టౌన్‌కి తరలించారు. అరెస్టు అయిన విద్యార్థి సంఘాల నాయకులను ఎన్ యూ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్చార్జి వెంకటస్వామి పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకై ఫలితాల్లో స్కామ్ జరిగిందని, ఒకే పరీక్ష కేంద్రంలో 8 విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడంపై అనుమానాలు వ్యక్తం అయితున్నాయన్నారు. ఒక్కో పరీక్ష పత్రం లికేజీలో లక్షల రూపాయలు చేతులు మారాయని, లక్షలాదిమంది జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని, ఒకే పరీక్ష కేంద్రంలో 67 మందికి ఎలా టాప్ ర్యాంకులు ఎలా వస్తాయని, సుప్రీంకోర్టు లో కూడా పలు పిటిషన్లు దాఖలు అయ్యాయని, నీట్ పరీక్ష ఫలితాలు జూన్ 14న విడుదల చేయాల్సి ఉండగా ఎన్నికల ఫలితాల రోజే నాలుగున ఎందుకు విడుదల చేశారని అన్నారు. వీటన్నిటిని చూస్తే ఫలితాల్లో జరిగాయని, కావున సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. మోడీ వెంటనే రాజీనామా చేయాలని, ఎన్‌టి ఎ ను రద్దు చేయాలని, నీట్ పరీక్షను మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఏఐపిఎస్‌యు సాయికుమార్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు మహేష్, విఘ్నేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా



అధ్యక్షురాలు అంజలి, పీడీఎస్‌యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేందర్, డాక్టర్ గణేష్, విద్యార్థి సంఘాల నాయకులు ప్రిన్స్, కార్తీక్, సాయినాథ్, నిఖిల్ రెడ్డి, గణేష్, ఆజాద్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.


## ఎంపీ అరవింద్ ఇల్లు ముట్టడికి యత్నించిన విద్యార్థి సంఘాల నాయకులు

**నరేంద్ర మోడీ ఇప్పటివరకు స్పందించకపోవడం దుర్మార్గం..**

**నాయకుల ఆగ్రహం**

**విద్యార్థి సంఘాల నాయకుల అరెస్ట్... విడుదల**

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటి ముట్టడికి యత్నించిన విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయా లని నరేంద్రమోడీ వెంటనే స్పందించాలని పి.డి.ఎస్. యూ జిల్లా అధ్యక్షుడు ఆర్. గౌతం కుమార్, ఏ ఐ పి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎంపీ అర వింద్ ఇల్లు ముట్టడి ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. అదేవిధంగా ఆందోళన కారులను అరెస్టు చేసి 3వ టౌన్‌కి తరలించారు. అరెస్టు అయిన విద్యార్థి సంఘాల నాయకులను ఎన్ యూ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్చార్జి వెంకటస్వామి పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వ హించే నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకై ఫలితాల్లో స్కామ్ జరిగిందని, ఒకే పరీక్ష కేంద్రంలో 8 విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడంపై అనుమానాలు వ్యక్తం అయితు న్నాయన్నారు. ఒక్కో పరీక్ష పత్రం లికేజీలో లక్షల రూపాయలు చేతులు మారాయని, లక్షలాదిమంది జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని, ఒకే పరీక్ష కేంద్రంలో 67 మందికి ఎలా టాప్ ర్యాంకులు ఎలా వస్తాయని, సుప్రీంకోర్టు లో కూడా పలు పిటిషన్లు దాఖలు అయ్యాయని, నీట్ పరీక్ష ఫలితాలు జూన్ 14న విడుదల చేయాల్సి ఉండగా ఎన్నికల ఫలితాల రోజే నాలుగున ఎందుకు విడుదల చేశారని అన్నారు. వీటన్నిటిని చూస్తే ఫలితాల్లో జరిగాయని, కావున సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు



జరపాలని డిమాండ్ చేశారు. మోడీ వెంటనే రాజీనామా చేయాలని, ఎన్‌టి ఎ ను రద్దు చేయాలని, నీట్ పరీక్షను మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఏఐపిఎస్‌యు సాయికుమార్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు మహేష్, విఘ్నేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, పీడీఎస్‌యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేందర్, డాక్టర్ గణేష్, విద్యార్థి సంఘాల నాయకులు ప్రిన్స్, కార్తీక్, సాయినాథ్, నిఖిల్ రెడ్డి, గణేష్, ఆజాద్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.


## కామ్రేడ్ డీవీకే స్మారక స్థూపావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నగర కార్యదర్శి సుధాకర్ పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



విప్లవోద్యమ నాయకుడు, ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ డీ. వీ. కృష్ణ స్మారక స్థూపావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దానికి సంబంధించిన పోస్టర్లను సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో డీవీకే నగర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ.. కామ్రేడ్ డి. వి. కృష్ణ పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యునిగా, రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యునిగా సుదీర్ఘకాలం పనిచేశారని, ఐఎఫ్టియు ఆలిండియా ప్రధాన కార్యదర్శిగా, బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారన్నారు. 50 సంవత్సరాల విప్లవ జీవితమంతా విప్లవోద్యమం నిర్మించటానికి చివరిదాకా కామ్రేడ్ డి. వి. కృష్ణ చేసిన కృషికి గుర్తుగా ఆయన స్మారక స్థూపాన్ని నిర్మించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కే. జీ. రాంచందర్, కే. రమ తదితరులు, వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి ముఖ్య నాయకులు హాజరవుతున్నారన్నారు. జిల్లాలోని కార్మికులు కర్షకులు, విప్లవ అభిమానులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డివిజన్ సహాయ కార్యదర్శి సాయగౌడ్, పీవోడబ్ల్యూ జిల్లా ప్రధానకార్యదర్శి కే. సంధ్యారాణి, పార్టీ నగర నాయకులు విఠల్, సాయిబాబా, అమూల్య, లలిత, వంశీకృష్ణ, గంగాధర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

## నీట్ పేపర్ లీకేజీ కి మోడీ బాధ్యత వహించాలి

**ఎన్.ఎస్.యు.ఐ జిల్లా ఇంచార్జ్, ఎన్ఎస్యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు స్వామి, జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్**

**నారాయణ కాలేజీ వద్ద విద్యార్థులతో సంతకాల సేకరణ**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నీట్ పేపర్ లీకేజీ పై కేంద్ర ప్రభుత్వ వైఖరి వ్యతిరేకిస్తూ ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ స్వామి, ఎన్.ఎస్.యు.ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్ ఆధ్వర్యంలో నారాయణ జూనియర్ కళాశాల వద్ద విద్యార్థులతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, వేణు రాజ్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీతో లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన బాధ్యులను తక్షణమే శిక్షించాలని, అదేవిధంగా పేపర్ లీకేజీ సంబంధించి ప్రధాని మోదీ బాధ్యత వహించాలని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో టీవీల ముందు కూర్చొని పరీక్షా పే చర్చ అంటూ నానా హడావిడి చేసే ప్రధాని మోదీ దేశంలో లక్షలాదిమంది కళ అయినా వైద్య విద్యకు సంబంధించి నిర్వహించిన పరీక్ష పేపర్ లీక్ అవడం కేంద్ర ప్రభుత్వం చేతగాని తనమేనని ఆయన అన్నారు. మొన్న నీట్ పేపర్ లీకేజీ, నిన్న నెట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రం డార్క్ డార్క్ వెబ్ సైట్లలో చెక్కర్లు కొట్టడం చూస్తుంటే కేంద్ర పరీక్ష నిర్వహణ సంస్థ అయిన ఎన్టిఏ ప్రశ్నాపత్రాల లీకేజీకి సంబంధం ఉన్న ముఠాలతో చేతులు కలిపినట్లు అనుమానం వ్యక్తం అవుతుందని అన్నారు. నీట్ ప్రశ్నాపత్రంతో వెలులోకి వచ్చిన ఈ లీకేజీల వ్యవహారం అంతకుముందు ఎన్ని పరీక్షల్లో జరిగే ఉంటుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.లక్షలాది మంది జీవితం నాశనమవుతున్నాయని, పరీక్షలు కూడా సరిగ్గా నిర్వహించని చేతకాని ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అని ఆయన మండిపడ్డారు. తక్షణమే ఎన్ టి ఏ చైర్మన్ ను అరెస్టు చేసి ఈ లీకేజీ వ్యవహారంతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని విచారించి వారందరిపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, పేపర్ లీకేజీతో నష్టపోయిన విద్యార్థులకు సత్వర న్యాయం దిశగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శివ, నిఖిల్ రెడ్డి, అక్షయ్, సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ గడ్డం అమృత రెడ్డికి విప్లవ జోహార్లు

టైమ్స్ ఆఫ్ వార్త,నాగారం

సూర్యాపేట జిల్లా నాగారం మండలం డి కొత్తపల్లి గ్రామంలో పిడిత ప్రజల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ గడ్డం అమృత రెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా తన చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించడం జరిగింది. పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ మాట్లాడుతూ కామ్రేడ్ గడ్డం అమృత రెడ్డి వ్యవస్థ మార్పు కోసం, పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తుంటే ఓర్వలేని కాంగ్రెస్ గుండాలు అతి కిరాతకంగా హత్య చేశారని దుయ్యబట్టారు. వ్యక్తులను నాశనం చేయడం ద్వారా పార్టీ లేకుండా పోతుందని కలలుగన్న కాంగ్రెస్ గుండాలు ఆలోచనలు హేయమైనదని అన్నారు. జీతగాళ్ళ సమస్య,సారా వ్యతిరేక ఉద్యమంలో,గ్రామంలో పెత్తందారుల ఆగడాలకు వ్యతిరేకంగా ఉద్యమించారని కొనియాడారు.పేదల పక్షాన కొట్లాడిన అమరవీరులు ప్రజల గుండెల్లో నిరంతరం



చిరస్మరణీయుడిగా ఉంటారని అన్నారు. కామ్రేడ్ గడ్డం అమృత రెడ్డి ఆశయాల సాధన కోసం, నేడు పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసి గ్రామ మాజీ సర్పంచ్ లు యానాల సుధాకర్ రెడ్డి, పెరమళ్ళ సత్తయ్య, కళింగ రెడ్డి, యెషబోయిన లింగయ్య, సమాద్, సంపేట రాకేష్, సురేష్, రమేష్, లింగాల సైదులు తదితరులు పాల్గొన్నారు




జనరల్ న్యూస్

GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఆదివారం,
23-06-2023




# ఇందూర్ న్యూరో సైకియాట్రిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పదవ వార్షిక రాష్ట్ర మహాసభలు

### ముఖ్య అతిథులుగా హాజరైన జాతీయ అధ్యక్షుడు

### లక్ష్మీకాంత్, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్, ఎమ్మెల్యే భూపతిరెడ్డి





**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర,ఇందుర్ న్యూరో సైకియాట్రిక్ ఆసుపత్రి డాక్టర్ విశాల్,డి అడిక్షన్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో 10వ వార్షిక తెలంగాణ రాష్ట్ర సైకియాట్రిక్ మహాసభలు స్థానిక కృష్ణ హోటల్లో నిర్వహించారు.మూడు రోజుల పాటు నిర్వహించే ఈ సభలలో భాగంగా రెండవ రోజు అయినా శనివారం ముఖ్య ఘట్టం మహా సభల ప్రారంభించిన రోజుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మీకాంత్ రాటి,అతిథులుగా ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వైద్యులందరూ కలిసి మత్తు పదార్థాలు దాని చికిత్స విధానంపై ముఖ్య అవగాహనను కల్పించారు.ఈ కార్యక్రమానికి వక్తలుగా బెంగళూరు నుంచి డాక్టర్ ప్రతిమా మూర్తి, కరీంనగర్ నుంచి డాక్టర్ కిషన్ పాల్గొని మత్తు పదార్థాల దుష్పరిణామాల గూర్చి వివరించారు. ఈ సభలు ఏర్పాటుచేసి మత్తు పదార్థాలపై అవగాహనను ఇస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర సైకియాట్రిక్ అసోసియేషన్ బృందానికి ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నిర్వాహకులను అభినందించారు.అంతే కాకుండా కమిటీ సభ్యులందరూ రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా తమ వంతు సహకారం ఇస్తామని అన్నారు.ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర సైకియాట్రిక్ అసోసియేషన్, ఇందూర్ న్యూరో సైకియాట్రిక్ ఆసుపత్రి డాక్టర్ విశాల్ ఆకుల,డ్రక్స్ డి అడిక్షన్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో పదవ వార్షిక మహాసభల ఆర్గనైజింగ్ సెక్రటరీ,తెలంగాణ సైకియాట్రిక్ సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విశాల్ ఆకుల,వార్షిక మహా సభల ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ జార్జిరెడ్డి, డాక్టర్ ఫణికాంత్ బృందం, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మిన్హాజ్ నాసిరాబది, డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ రవితేజ, డాక్టర్ ఆశ మౌనిక తదిత వైద్య సిబ్బంది పాల్గొని శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతినిధులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా నూతన కార్యవర్గ బాధ్యతలను కూడా డాక్టర్ మిన్హాజ్ నజీరాబాద్ నూతన అధ్యక్షుడు అయిన డాక్టర్ అశోక్ అలించంద్ కు బాధ్యతలు అప్పగించారు.

# నీట్ లీకేజ్ పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరపాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**





నీట్ పరీక్ష లీకేజీపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ(సిపిఐ)పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్ డిమాండ్ చేశారు.శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నీట్ పరీక్ష మళ్ళీ, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇంటిని ముట్టడించిన విద్యార్థి, యువజన నాయకులను అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.కేంద్ర ప్రభుత్వం పేపర్ లీకేజీ పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించి,కేంద్ర విద్యాశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ పై దాడికి పాల్పడిన పోలీసులను సస్పెండ్ చేయాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమం ఉదృతం చేస్తామని తెలిపారు.

# బెస్ట్ అసిస్టెంట్ గవర్నర్ అవార్డు అందుకున్న శ్రీనివాస్ రావు కు ఘన సన్మానం

### తల్వార్ బహూకరించిన రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు దర్శన్ సింగ్ సోఖీ



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

రోటరీ జిల్లా 3150 ఆధ్వర్యంలో నిర్వహించిన 2023- 24వ సంవత్సరానికి ఉత్తమ అసిస్టెంట్ గవర్నర్ అవార్డును అందుకున్న సందర్భంగా మాస్టర్ వి. శ్రీనివాస రావును నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సంస్థలలో పని చేస్తూ కార్యదర్శిగా, అధ్యక్షునిగా సమాజ శ్రేయస్సు కోసం తోడ్పాటు అందిస్తున్నారని ఆయన విశిష్ట సేవలను గుర్తించి కాలనీవాసులందరూ కలిసి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు దర్శన్ సింగ్ సోఖీ చేతుల మీదుగా తల్వార్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు దర్శన్ సింగ్ సోఖీ, బబ్లూ భాయ్, డాక్టర్ సురేష్ కుమార్, యాది రెడ్డి, రామ్మోహన్, కాలేరు శ్రీనివాస్, సత్య ప్రసాద్, దామోదర్ మాలు, నరేష్, అగర్వాల్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# గత పది ఏళ్ల పరిపాలనలో అంతా అవినీతి అక్రమాలు అరాచకాలకే సరిపోయింది

### మున్సిపల్ కార్పొరేషన్ సాధించిన అభివృద్ధి శూన్యమే

### శానిటేషన్, హెల్త్ విభాగంలో

### వందల మంది కార్మికులు ఉన్నప్పటికీ అస్తవ్యస్తంగా డ్రైనేజీ

### లోతట్టు ప్రాంతాల పై ఎటువంటి చర్యలు తీసుకుంటారు...

### భూ కబ్జా, చెరువుల కబ్జా లపై చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలు ఏంటి

### ఉద్యోగ విరమణ పొందిన వారిని తిరిగి విధుల్లో కొనసాగించడంలో అంతర్యం ఏంటి

### కేంద్ర మంత్రుల సహకారంతో నిజామాబాద్ ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం

### మునిసిపల్ సర్వసభ్య సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



గత పది సంవత్సరాల పరిపాలనలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అంతా అవినీతి అక్రమాలతో పాటు అరాచకాలకే సరిపోయిందని సాధించిన అభివృద్ధి శూన్యమేనని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మండిపడ్డారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు నిజామాబాదు కార్పొరేషన్ పదవి కాలం ముగిసి మల్లి కొత్త పాలక వర్గాన్ని ఎన్నుకునే సమయం దగ్గరకు వస్తున్నా మున్సిపల్ సాధించిన అభివృద్ధి శూన్యమని, గత 10 ఏళ్ల పరిపాలన మొత్తం అవినీతి, అక్రమాలు, అరాచకాలతో నడిసిందని, నిజామాబాదు కార్పొరేషన్ అంటేనే అవినీతికి కేరఫ్ అడ్రస్ గా మారిందని, మున్సిపల్ లో ఒక్క శాఖ అని కాకుండా అన్ని శాఖల్లో అవినీతి మయంగా మారిందన్నారు. శానిటేషన్ నుంచి మొదలు పెడితే టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, ఇంజనీరింగ్ ఇలా అన్ని శాఖల్లో అవినీతి జరుగుతుందని ఆయన అసహనం వ్యక్తం చేశారు. బడ్జెట్ చుస్తే కోట్ల రూపాయలు కేటాయింపు ఉందని కానీ పనులు మాత్రం జరగడం లేదు అన్నారు. శానిటేషన్ ఆండ్ హెల్త్ లో వందల మంది కార్మికులు ఉన్నా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందని, అవినీతి అధికారులకు ఏటీఎంగా మారిన పరిస్థితిని, రాబోయేది వర్షాకాలం లోతట్టు ప్రాంతాలు, స్ట్రామ్ వాటర్ గురించి ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారని ప్రశ్నిస్తూ సంబంధిత అధికారులు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని చూచించారు. కార్పొరేషన్ పరిధిలో అనేక కబ్జాలు తన దృష్టికి వస్తున్నాయని, ప్రభుత్వ స్థలాల కబ్జాలే కాకుండా చివరికి చెరువులను కూడా కబ్జా చేస్తున్నారని అందుకు సాక్ష్యంగా నాగారంలో ఉన్న బొందెం చెరువు, అర్సపల్లిలో ఉన్న రామార్తి చేరువు వాటి పైన ఇరిగేషన్ శాఖ ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. దీనిపై దృష్టి సారించి వెంటనే నగరంలో కబ్జాలు అరికట్టాలని సూచించారు.మున్సిపల్ శాఖలల్లో ఉద్యోగ విరమణ చెందిన వారిని మరల విధుల్లో పెట్టడం పైన అంతర్యం ఏంటని ప్రశ్నించారు. కౌన్సిల్ సమావేశంలో ఉన్న పాలన అధికారులు ఇప్పటికైనా ప్రజా సమస్యలపై, పాలన పైన దృష్టి సారించాలని, నిజామాబాదు కార్పొరేషన్ అంటే అవినీతికి కేరాఫ్ అనే అడ్రస్ ను మారే విధంగా పని చేయాలనీ సూచించారు. లేదంటే ఖచ్చితంగా కార్పొరేషన్ లో ఉన్న అవినీతిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, అవసరమైతే విచారణ కమిటీ వేసి నిజామాబాదు మున్సిపల్ ప్రక్షాళన చేస్తామని హెచ్చరించారు. నిజామాబాదు అర్బన్ అభివృద్ధి తన లక్ష్యం అని, నిజామాబాదును స్మార్ట్ సిటీగా చేయాలనే లక్ష్యం కూడా పెట్టుకున్నమని, ఎంపీ ధ్వారా బిజెపి కేంద్ర మంత్రుల సహాయంతో తప్పకుండ ఇందూర్ ను స్మార్ట్ సిటీగా తెస్తాం అని స్పష్టం చేశారు.

# భోజనంలో బల్లి రావడం విద్యార్థుల జీవితాలతో చెలగాటమే

### యూనివర్సిటి గర్ల్స్ హాస్టల్ ఘటనపై చర్యలు చేపట్టాలి

### పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్





**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

యూనివర్సిటీ గర్ల్స్ ఘటనపై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్. యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో జరిగిన ఘటన సంబంధించి పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ లో గర్ల్స్ హాస్టల్ లో భోజనంలో బల్లి రావటం అంటే విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటమే అని, గతంలో కప్ప వచ్చిన సందర్భాన్ని చూశామని, అయినా యూనివర్సిటీ అధికారుల బాధ్యత లోపం వల్ల ఇటువంటి ఘటనలు జరుగుతున్నయని వారు ఆరోపించారు. ప్రతిరోజు వార్డెన్ నిత్యం అందుబాటులో ఉండాలని, వీసీ యూనివర్సిటీ సందర్శించాలని, ఘటన పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు కార్తీక్, ప్రిన్స్, సాయినాథ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికే బొగ్గు గనులను కేటాయించాలి

### బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

### కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



సింగరేణి బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని సింగరేణి కోల్ మెన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని దిల్ కుశ అతిథి గృహంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగారాపు కిషన్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో సింగరేణికి సంబంధించిన పలు అంశాలను క్షుణ్ణంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వివరించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈసందర్భంగా యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ, సింగరేణికి నూతన బొగ్గు బ్లాకులు కేటాయించాలి, రాష్ట్రంలోని గత ప్రభుత్వం రాజకీయ కారణాలతో బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనకుండా, సింగరేణి మనుగడకు తీరని అన్యాయం చేసిందని, వెంటనే కొత్త బొగ్గు బ్లాకులు కేటాయించి సింగరేణిని కాపాడాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్ కో, జెన్ కో ల నుండి సింగరేణికి 29వేల కోట్ల బకాయిలు చెల్లించాలని, తగిన చర్యలు తీసుకొని, బకాయిలు సింగరేణికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నుండి చెల్లించి, ఆర్థిక పరమైనటువంటి సంక్షోభం నుండి సింగరేణి కాపాడాలన్నారు. సింగరేణిలో 4ఏరియాలలో కొత్తగూడెం, భూపాలపల్లి, రామగుండం, బెల్లంపల్లి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయించుటకు చర్యలు తీసుకోవాలని, సింగరేణి నుండి ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయలు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు వైద్య ఖర్చుల నిమిత్తమై చెల్లిస్తున్నారని, ఆ ఖర్చులు నివారించి, సింగరేణి కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందించుటకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. సింగరేణిలో మెరుగైన విద్య కార్మికుల పిల్లలకు అందించడం కోసం కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరగా స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి త్వరలోనే సింగరేణి ద్వారా కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుచేసి కార్మిక పిల్లలకు నాణ్యమైన విద్య అందించుటకు చర్యలు తీసుకుంటానని తెలిపారన్నారు. రామగుండం మెడికల్ కళాశాల నిర్మాణానికై సింగరేణి భూమితో పాటు 500 కోట్ల రూపాయలు నిధులు ఏర్పాటు చేసినప్పటికిని కేవలము 7 సీట్లే ఇచ్చి, సింగరేణి కార్మికులకు పిల్లలకు తీరని అన్యాయం చేస్తున్నారని. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సనత్ నగర్ ఈఎస్ఐ మెడికల్ కాలేజీలో కార్మికుల పిల్లలకు 50 శాతం సీట్లు కేటాయించినట్లుగా, రామగుండం మెడికల్ కళాశాలలో సింగరేణి కార్మికుల పిల్లలకు 50 శాతం సీట్లు కేటాయించాలని కోరారు. కోలిండియా మాదిరిగా సింగరేణిలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులందరికీ హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించే విధంగా సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలన్నారు. సింగరేణి సిఎస్ఆర్, డిఎంఎఫ్టి నిధులను సింగరేణి ప్రాంతాలలోనే ఖర్చు చేసి, ఆ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడాలని, దీనికై తగిన ఆదేశాలు జారీ చేయాలన్నారు. స్పందించిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి త్వరలో సింగరేణిలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి, కార్మికుల సంక్షేమము, సింగరేణి ఆర్థిక స్థితిగతులపై వాస్తవ పరిస్థితిని కార్మికులకు తెలియజేసి, సింగరేణిని కాపాడటానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు కారంపూడి శ్రీనివాసరాజు, గుర్రం ప్రదీప్ కుమార్,రంజిత్ కుమార్, సంతోష్, మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు డొనికెల రమేష్, ఏరియా కార్యదర్శి చెట్టు వీరన్న, తదితరులు పాల్గొన్నారు

# క్రమశిక్షణతో ఉద్యోగ ధర్మాన్ని పాటించాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

కారుణ్య నియామకాల ద్వారా సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందిన నూతన కార్మికులు క్రమశిక్షణతో తమ ఉద్యోగ ధర్మాన్ని పాటించాలని సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ సూచించారు. శనివారం స్థానిక జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు 24మంది మెడికల్ ఇన్ వాలిడేషన్ కార్మికుల వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియాలో ఇప్పటివరకు 1830 మంది వారసులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని ప్రదేశాలు,పని సమయాలు భిన్నంగా ఉంటాయన్నారు.విధులకు గైర్హాజరైతే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశము ఉందని సూచించారు. సంస్థలో కష్టపడి పనిచేసిన వారికి జనరల్ మేనేజర్ స్థాయికి ఎదిగే అవకాశం ఉన్న ఏకైక సంస్థ సింగరేణి సంస్థ అని, కష్టపడి పని చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సిఎంఓఏఐ ఏరియా కార్యదర్శి పైడీశ్వర్, ఏరియా డివైపిఎం లు మైత్రేయ బంధు, సత్య బోస్, పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

### బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



గత 25ఏళ్ల క్రితం ప్రారభించిన బోధన్ లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి కంటిచూపు సమస్యలున్న వారికి కంటి చూపునిస్తుందని.అంతేకాకుండా వృద్దులకు సైతం సేవ చేయడానికి వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా 50మంది వృద్ధులు ఉండేందుకు భవనాన్ని నిర్మించడం బోధన్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కొనియాడారు.శనివారం ఎడపల్లి మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో నిర్మించిన వృద్దాశ్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే వృద్దాశ్రమం ఆవరణలో మొక్కలు నాటారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... వృద్దులకు వృద్దాప్యంలో సేవలు చేయాలన్న ఆలోచనతో దాతల సహకారంతో వృద్దాశ్రమం నిర్మించడం మంచి ఆలోచన అని ఆయన అన్నారు.దీని నిర్మాణం కోసం స్తలాన్ని కేటాయించిన జైతాపూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి శ్రీనివాస్ రావును ఆయన అభినందించారు. రాబోయే రోజులలో వృద్దాశ్రమం అభివృద్ధికి తాను శాయ శక్తులా కృషి చేస్తానని తన నిధుల నుండి 10లక్షలు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యేను లయన్స్ క్లబ్ ప్రతినిధులు శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్ పర్సన్ రజిదాయాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు పులి శ్రీనివాస్,జిల్లా అద్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, జిల్లా నాయకుడు తాహెర్ బిన్ హందాన్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్, ప్రతినిధులు బసవేశ్వరరావు, నరసింహారావు, శ్రీనివాస్ రావు,కృష్ణారావు, నారాయణ, సూర్యనారాయణ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
23-06-2023



# మురికి కాలువ పక్కన రోడ్డుపై మృతి చెందిన పసికందు మృతదేహం లభ్యం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజమాబాద్ జిల్లా కేంద్రం లోని మూడవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుబాష్ నగర్ లో గల జిల్లా పరిషత్ ప్రక్కన గల్లీలో ఒక పసికందు మురికి కాలువకు పక్కన రోడ్డుపై మృతి చెంది ఉందని మూడవ టౌన్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. టౌన్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటన స్థలానికి చేరుకుని అట్టిపసికందు మృతదేహాన్ని పరిశీలించి పంచనామా చేసి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ తరలించామని తెలిపారు. సభ్య సమాజం సిగ్గుపడే విధంగా అప్పుడే పుట్టిన బిడ్డను ఇంత పైశాచికంగా బిడ్డను చంపుకున్న ఆ తల్లిని త్వరలోనే పట్టుకొని కోర్టుకు అప్పగిస్తామని తెలిపారు. నేటి సమాజంలో తల్లి అయ్యే అదృష్టం లేక ఎంతో మంది మహిళలు దేవుళ్ళకు మొక్కుతూ నోములు వ్రతాలు చేస్తున్న సందర్భాలు ఉన్నాయి. అదేవిధంగా సంతానం లేక దత్తత తీసుకుని పెంచుకుంటున్న పరిస్థితులు లేకపోలేదు. అలాంటి పరిస్థితుల్లో ఇంత దారుణంగా అప్పుడే పుట్టిన బిడ్డను మురికి కాలువ పక్కన రోడ్డుపై పడేసిన ఆనరరూప రాక్షసి తల్లికి శిక్ష పడాలని స్థానికులు తెలిపారనీ అన్నారు. ఎవరిచేత నైన మోసపోయి తల్లి అయిందా... లేక అడకుతూరు జన్మించిందని అఇష్టంతో కడతేర్చారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నమని పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ రోజు వరకు ఈ చుట్టూ ప్రక్కల గత నాలుగైదు రోజుల క్రితం నుంచి ఈ రోజు ఉదయం వరకు ఎవరైనా మహిళ ప్రసవించి తన ఆడ పసికందును సుభాష్ నగర్ జెడ్పీ ప్రక్కన గల గల్లీలో పారవేసి ఉన్నట్లు ఎవరికైనా సమాచారం ఉన్నట్లైతే ఈ క్రింద తెలుపబడిన నంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మూడవ టౌన్ యస్. ఐ.. పోన్ నంబర్ 8712659839, లేదా సి.ఐ. టౌన్ 8712659836, లేదా ఏ. సి. పి. నిజామాబాద్ 8712659807 పోన్ నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారీ పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# విద్యార్థి సంఘాల సలహా సూచనలను తప్పకుండా ఆదరిస్తాం

**విద్యార్థి సంఘాలు యాజమాన్యాలకు సహకరిస్తే**

**మంచి విద్యను అందించేందుకు సాధ్యం**

**ప్రైవేటు పాఠశాలల పై విద్యార్థి సంఘాల దాడులు సరికాదు**

**ట్రస్మా జిల్లా అధ్యక్షుడు నిత్యానంద్**

**దాడులతో భయభ్రాంతులకు గురిచేసి ఆటంకం కలిగించడం సరికాదు**

**గుర్తింపు పొందిన విద్యార్థి సంఘాల ఉద్యమాలకు చేయూతను అందిస్తున్నాం**

**సంఘాల పేరుతో చిన్న పాఠశాలలపై బలవంతపు వసూలు చేస్తున్నారు**

**కొన్ని పాఠశాలల నిర్వహణకు అప్పుల పాలవుతున్న యాజమాన్యాలు లేకపోలేదు**

**విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకే పాఠ్యపుస్తకాలు, ఇతర సామాగ్రిని అందిస్తున్నాము**

**విద్యాలయాలను వ్యాపార సంస్థలుగా ఆరోపించడంలో వాస్తవం లేదు**

**విద్యార్థి సంఘాల నాయకుల భవిష్యత్తు దృష్ట్యా చర్యలు తీసుకోవడం లేదు**

**ట్రస్మా రాష్ట్ర స్పోక్స్ పర్సన్ సేపూర్ జయసింహ గౌడ్**

**విద్యార్థి సంఘాల దాడులను నిరసిస్తూ డీ ఈ ఓ కు ఫిర్యాదు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



విద్యార్థి సంఘాలు విద్యాసంస్థల యాజమాన్యాలతో సహకరించి వారి సమన్వయం అందిస్తే భావితరాల కోసం నాణ్యమైన మంచి విద్యను అందించేందుకు సాధ్యమవుతుందని తస్మా సంఘం బాధ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యాసంస్థల నిర్వహణకు ఆటంకం కలుగుతున్న దృష్ట్యా ట్రస్మా ఆధ్వర్యంలో సుమారు 30 మంది పాఠశాల నిర్వాహకులు జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి విద్యార్థి సంఘాల దాడుల పట్ల నిరసన వ్యక్తం చేస్తూ పాఠశాల నిర్వహణకు సహకరించాలని డీఈఓ దుర్గాప్రసాద్ కు మెమోరాండం అందజేశారు. అనంతరం ట్రస్మా నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు నిత్యానంద్ మాట్లాడుతూ.., విద్యార్థి సంఘాలు, పాఠశాల యాజమాన్యాలు కలిసి పనిచేసినట్లయితే మంచి విద్యని మన తెలంగాణ ప్రాంత పిల్లలకి ఇవ్వడానికి వీలవుతుందని, మేము ఇస్తున్న సౌకర్యాలని వ్యాపార దృక్పథంతో కాకుండా వారికి సౌకర్యం కోసం ఏర్పాటు చేసినవిగా భావించి విద్యార్థి సంఘాలు సహకరిస్తే ఇరువురికి సమంజసంగా ఉండి మన తెలంగాణ విద్యార్థులు ఉన్నత విలువలతో కూడిన మంచి విద్యను అందుకోవడానికి వీలవుతుందని, విద్యార్థి సంఘాల సూచనలను, వారి సలహాలని తప్పకుండా మేము ఆదరిస్తామని ఆయన తెలియజేశారు. అనంతరం ట్రస్మా రాష్ట్ర స్పోక్స్ పర్సన్ సేపూర్ జయసింహ గౌడ్ మాట్లాడుతూ.., ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థి సంఘాల పేరిట కొంతమంది యువకులు పాఠశాలలపై దాడి చేస్తూ విద్యార్థులను, ఉపాధ్యాయులను, పాఠశాల యాజమాన్యాన్ని భయపెడుతూ పాఠశాలల ప్రశాంత నిర్వహణకు ఆటంకం కలిగించడం సరికాదన్నారు. జాతీయ, రాష్ట్రస్థాయి గుర్తింపు పొందిన విద్యార్థి సంఘాలకు వారి ఉద్యమాలకు మా వంతు చేయూతనిస్తూనే ఉన్నామని ఆయన తెలియజేశారు. కొంతమంది వ్యక్తులు సంఘాల పేరు చెప్పుకొని బలవంతపు వసూళ్లు, చిన్న పాఠశాలలకు ఎంతో ఇబ్బందికరంగా మారిందని, బడ్జెట్ ప్రైవేట్ స్కూళ్లలో స్వయం ఉపాధి కోసం ఏర్పాటు చేసిన పాఠశాలలు ఎక్కువగా ఉన్నాయని, వారి జీతభత్యాలు కూడా సరిగా అందిన పరిస్థితుల్లో పాఠశాల నిర్వహణ కొనసాగిస్తున్నారనే విషయాన్ని తెలుసుకుని సహకరించాలని ఆయన కోరారు. ఇలాంటి ఒత్తిళ్ళ వల్ల మానసికంగా వేదన పడుతూ చాలామంది పాఠశాల నిర్వాహకులు అప్పుల పాలవుతున్నారని ఆయన వివరించారు. విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని ప్రతి తల్లిదండ్రి కొనుక్కోవాలంటే కొన్ని రోజులు కేటాయించి మార్కెట్లో తిరిగాల్సి వచ్చేదని, అన్ని వస్తువులు పూర్తిగా దొరకడం కష్టంగా ఉంటుందని తల్లిదండ్రుల కోరిక మేరకే పాఠశాలలో వారి సౌకర్యార్థం పాఠ్య పుస్తకాలు, ఇతర సామాగ్రిని ఒకే చోట అందించడం కోసం లాభ పేక్ష లేకుండా తెప్పించి సౌకర్యవంతంగా పనిచేస్తున్నామన్నారు. అయితే ఈ విషయంలో విద్యార్థి సంఘాలు తప్పుపడుతూ పాఠశాల యాజమాన్యాలు వ్యాపార దృక్పథంతో ఈ పని చేస్తున్నారని ఆరోపిస్తూ పలు విధాలుగా పాఠశాల నిర్వహణలో విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగిస్తూ పాఠశాల నిర్వహణని అడ్డుకోవడం సరైన విధానం కాదన్నారు. కేవలం తల్లిదండ్రుల, విద్యార్థుల సౌకర్యం కోసం వేసిన ఈ సౌకర్యాన్ని తప్పుపట్టి దాడులు చేయడం అమానుషంగా భావిస్తున్నామన్నారు. విద్యార్థి సంఘాలలో పనిచేస్తున్న యువకులు కూడా విద్యార్థులే కావడం వల్ల వారి మీద ఎలాంటి చర్య తీసుకున్నా వారి భవిష్యత్తు పాడవుతుందనే ఉద్దేశంతో సామరస్యంతో మెలుగుతున్న పాఠశాలల యాజమాన్యాలన్నీ మరింత ఇబ్బంది పెడితే భవిష్యత్తులో వారు కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో గోజూరి అరుణ్,పట్టణ అధ్యక్షుడు ధర్మరాజు,కోశాధికారి నాగరాజు, మోహన్,వివిధ మండలాల అధ్యక్షులు,కార్యదర్శులు పాఠశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# కన్వేయన్స్ డ్రైవర్లు రెండు నెలలుగా అందని వేతనాలు

**కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలి**

**ఎస్సికెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి ఓసిపిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కన్వేయన్స్ డ్రైవర్లకు గత రెండు నెలలుగా వేతనాలు లేక,కుటుంబాలను పోషించుకోలేక, ఆర్థికంగా అల్లాడిపోతున్నారని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కన్వేయన్స్ డ్రైవర్లకు వచ్చేవి అరకొర వేతనాలని, అవి సైతం నెలల తరబడి రాకుంటే కార్మికులు, వారి కార్మికుల కుటుంబాలు ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. సింగరేణి యాజమాన్యం అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెల 7న వేతనాలు ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ దానిని అమలు చేయడంలో అధికారులు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని, సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు ప్రకారం ప్రతినెల 7న వేతనాలు ఇవ్వని కాంట్రాక్టర్ల పైన చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు. కార్మికుల పరిస్థితులను అర్థం చేసుకొని, సింగరేణి అధికారులు స్పందించి, కన్వేయన్స్ డ్రైవర్లకు రావలసిన రెండు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా ప్రతి నెల వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న కాంట్రాక్టర్ల పైన తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సతీష్, రాజేశం, సురేష్, కుమార్, రవిందర్, సాగర్, రవి పాల్గొన్నారు.

# పాఠశాలలో నాణ్యతతో పనులను నిర్వహించాలి : జడ్పీ సీఈఓ



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



అమ్మా ఆదర్శ పాఠశాల పథకం కింద నిర్వహిస్తున్న పనులను నాణ్యతతో నిర్వహించాలని జడ్పీ సీఈఓ ఉష పేర్కొన్నారు.శనివారం ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సి ఫారం, బాపునగర్, గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జడ్పి సీఈఓ ఉష తనిఖీ చేశారు. పాఠశాలలలో తాగునీటి ట్యాంకు, సెప్టిక్ ట్యాంకును పరిశీలించారు. మౌలిక వసతుల కల్పనలో లోటు రావద్దని ఆమె సూచించారు.విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చూడాలని సిబ్బందిని సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాలలోని పనులను నాణ్యతతో నిర్వహించాలని,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ, రవిప్రకాష్, సెక్రటరీ లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# 26న గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మికుల సమస్యలపై ధర్నా

**సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 26న కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టనున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యాలయంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నూర్జహాన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ బకాయి వేతనాలు, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలైన బకాయి వేతనాలు నిజామాబాదులో జిల్లాలో 5 నుంచి 6 నెలలు, కొన్ని జిల్లాలో 8 నుంచి 10 నెలల వరకు ఉన్న పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంచాయతీ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ ఇయ్యాలని, జీవో నెంబర్ 51 సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించి సహాయ కార్యదర్శులుగా నియమించారని పంచాయతీ సిబ్బందికి 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని అమలు చేయాలన్నారు. పంచాయతీ సిబ్బందికి దహన ఖర్చులకు రూ.10వేల రూపాయల నుంచి రూ.20వేలకు పెంచాలని, విధి నిర్వహణలో చనిపోయిన పంచాయితీ సిబ్బందికి రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను అమలు చేయాలని డిమాండ్లతో ఈ ధర్నాలు చేపట్టనున్నమని తెలిపారు. యూనియన్ రాష్ట్ర ఆఫీసు బేరర్స్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, రంగాల బాధ్యులు, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికు సమస్యలపై ఈనెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేష్, జంగం గంగాధర్, సాయిలు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.అభినందనలతో జంగం గంగాధర్ జిల్లా ఉపాధ్యక్షులు

# రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుంది

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు బడుగు బలహీన వర్గాల పేదల అభ్యున్నతికి, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గండె రాంచందర్, చిర్రకుంట గ్రామ మాజీ సర్పంచ్ ఓడ్నాల కొమురయ్య లు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేయాలని నిర్ణయించిన సందర్భంగా శనివారం మండలంలోని చిర్రకుంట గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దల రాజయ్య, కామెర బాలయ్య, దుర్గం సుధాకర్, మండే మహేందర్, సత్యనారాయణ, కొప్పుల రాములు, సంపత్ రావు, అత్తి పోశయ్య, చిందం కుమార్, చిరుత లింగయ్య, బొలిశెట్టి శ్రీనివాస్, కడియాల రాములు, ఉప్పులపు భూమయ్య, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన మాటను ఖచ్చితంగా నెరవేరుస్తుంది




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన గొప్ప నాయకురాలని, అదేవిధంగా రాహుల్ గాంధీ వరంగల్ లో రైతు డిక్లరేషన్ ప్రకటన చేయడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఖచ్చితంగా నెరవేస్తుందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్ లు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ అమలుకు ఆమోదం తెలపడంతో శనివారం పట్టణంలోని ఐఎన్టియూసీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడానికి నిర్ణయించడం హర్షనీయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన 8 నెలల్లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ అమలు చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని,రానున్న రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్,పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్,పట్టణ ఉపాధ్యక్షులు కనకం రాజు, పట్టణ యువజన అధ్యక్షులు ఎండి నయీమ్,యువజన కాంగ్రెస్ నాయకులు మహంత్ అర్జున్, వడ్లూరి సునీల్ కుమార్,మంకు రమేష్, బూడిద శంకర్,జమాల్పూరి నర్సోజి,అందుగుల లక్ష్మణ్, జావిద్ ఖాన్, ఇసాక్,అంజి, రాజేష్,ఆకుదారి శ్రీనివాస్, సజ్జు,వీరన్న,శ్రీనివాస్, సునర్కర్ రాంబాబు మూడారపు శేఖర్,సాగర్, రాజేష్,కవిత,మహేశ్వరి, సాయి,కిరణ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 23-06-2023


# రెండు లక్షల రుణమాఫీ త్వరలోనే.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణలో మెజారిటీ ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని దీన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు 2లక్షల రుణమాఫీకి గ్రీన్ సిగ్నల్ చూపారని రెండులక్షల రుణమాఫీ త్వరలోనే జరుగబోతుందని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న రుణమాఫీ పై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రైతులకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, త్వరలో పూర్తి రుణ మాఫీ, చేయడంతో పాటు గత కొన్ని ఏళ్లుగా పెండింగ్ లో వున్న దరణి సమస్యలను పరిష్కారం చేయబోతుందని ఎంఎల్ఏ తెలిపారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన రెండులక్షల రుణమాఫీని త్వరలోనే అమలు చేయబోతు న్నామని,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవనం సాగించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.నిజాంసాగర్ ద్వారా 2లక్షల75వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని,ధరణిలో భూసమస్యలకు సంబంధించి తమకు 49వేల దరఖాస్తులు అందాయని వాటిని స్థానిక కలెక్టర్ ల చొరవతో సమస్యలను పరిష్కరించి అందరికీ పాస్ బుక్కులు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందరికి రైతు బంధు అందేలా చర్యలు తీసుకుం టామన్నారు.పంటలకు వేసే ఫర్టిలైజర్ కొరత లేకుండా చేస్తున్నామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూ సమస్యలు పరిష్కరించి పాస్ బుక్కులు అందజేయడం,పాతరుణాల మాఫీ,కొత్తరుణాలను అందించడం వంటి రెండు ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్ పర్సన్ రజితయాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులిశ్రీనివాస్,జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,జిల్లా నాయకుడు తాహెర్ బిన్ హందాన్, స్థానిక నాయకులు,పాల్గొన్నారు.

# 11 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత కేసు నమోదు



టైప్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తిరుమలగిరి మండలం రాజా నాయక్ తండ లో మాలోత్ రంగమ్మ యొక్క ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 11 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని నమ్మదగిన సమాచారం మేరకు తిరుమలగిరి ఎస్ఐ గారు తన సిబ్బందితో వెళ్లి పట్టుబడి చేసి అట్టి పీడియస్ బియ్యాన్ని అక్రమంగా నిలువ ఉంచిన ధరావత్ బిచ్చ,తండ్రి అనుమ, వయసు 33 సంవత్సరాలు, గ్రామం :రాళ్ల, జనగాం, యాదాద్రి, భువనగిరి, డిస్ట్రిక్ట్, వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా తాను చుట్టుపక్కల గ్రామాలలో తిరుగుతూ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేస్తూ, ఇతర ప్రాంతాలలో అధిక ధరలకు విక్రయిస్తూ ప్రభుత్వాన్ని ప్రజలను మోసం చేస్తూ అక్రమ లాభం పొందుతున్నట్టు చెప్పినాడు, అట్టి వ్యక్తిపై కేసు నమోదు దర్యాప్తు చేయడం జరిగినది.

# తుంగతుర్తి పట్టణ కేంద్రంలో స్పెషల్ ఆఫీసర్ల పనితీరు శూన్యం

**పలుమార్లు వార్తా కథనాల్లో వచ్చిన పట్టించుకోని వైనం**

**వీధిలైట్లు లేక పాములు తేల్లు తో బెంబేలెత్తుతున్న ప్రజలు**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి పట్టణంలో తొమ్మిదవ వార్డు కాలనీ లోని నాగవల్లి వీరయ్య ఇంటి నుండి పెద్ద బోయిన సత్యనారాయణ ఇంటి వరకు కంప చెట్లతో నిండిపోవడం జరిగింది.పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరం వర్షాకాలం సీజన్ కావడంతో కాలనీ ప్రజలు వ్యవసాయ పనులు కూలి పనులు ముగించుకొని చీకటి పూట నిత్యవసర సరుకులు తెచ్చుకోవాలన్న వీధిలైట్లు లేకపాములు తేళ్లు పందులు రావడం జరుగుతున్నాయి. వెంటనే మండల అధికారులు కాలనీపై దృష్టి పెట్టి గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బందితో కంప చెట్లను తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు. లేని వేళలో జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని కాలనీ ప్రజలు అన్నారు.

# గుజ్జారి గంగారం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లంగ్రామంలో కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్న గుజ్జరి గంగారాంను పరామర్శించిన ఏనుగు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాన్సువాడ ఎక్స్ ఎమ్మెల్యే. నిన్న జరిగిన చదురు మధురు సంఘటనలను తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రతాప్ సింగ్ రాథోడ్, మాజీ ఏఎంసీ పాత బాలు, వర్ని ఎంపీపీ మేక వీర్రాజు, మండల అధ్యక్షులు మంత్రి గణేష్ ,బోర్లం గ్రామంలో ఎంపీటీసీ పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్ రెడ్డి ,మలిదశ ఉద్యమ ఫోరం ప్రధాన సలహాదారు పెద్ద పెద్ద పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, ఎక్స్ ఎంపిటిసి మన్నె విట్టల్, మద్యల్చేరు గంగారం, కమ్మరి నర్సింలు, ఎక్స్ సదర్స్ షేక్ మహబూబ్ ,సయ్యద్ అహ్మద్, సయ్యద్ మంజూరు, పెద్దపట్లోళ్ల వెంకట్రాంరెడ్డి,బొప్పని శీను, సెంట్రింగ్ సాయిలు, గుజ్జరి రంజిత్ కుమార్ ,తడ్కోల్ వెంకట్ రెడ్డి , ఆటో కాశీరం, తదితరులు, పాల్గొన్నారు.

# గందరగోళంగా సాగిన జిల్లా పరిషత్ చివరి సాధారణ సర్వసభ్య సమావేశం



**ఆర్మూర్ నియోజకవర్గంలో కొన్ని గ్రామాలకు బస్సులను కేటాయించాలి..**

**ప్రతిపాదించిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**

**స్కానింగ్ సెంటర్ ను ఎందుకు సీజ్ చేయలేదు...?**

**తీవ్రంగా ప్రశ్నించిన మహిళ జడ్పీటిసీలు**

**మహిళలంటే ఇంత చిన్నచూపా..?**

**సమావేశానికి సహకరించిన జడ్పిటీసీ, ఎంపీపీ లకు ధన్యవాదాలు**

**జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహిళలకు ఇబ్బందికరంగా మారుతున్న స్కానింగ్ సెంటర్ల విషయంలో మహిళ జెడ్పిటిసిలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇంతటి ఘోరం జరుగుతున్నప్పటికీ ఆ స్కానింగ్ సెంటర్ ను ఎందుకు సీజ్ చేయలేదని సమావేశంలో ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో చివరి సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు అధ్యక్షతన జరిగింది. పదవి కాలం జూలై 4 తో ముగియనుండడంతో చివరి సాధారణ సర్వసభ్య సమావేశం జిల్లా జడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు, కార్యనిర్వహణ అధికారి ఉష ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు అభివృద్ధిని వివరించారు. బ్యాంకు లింకేజీ ద్వారా మహిళల సాధికారత సాధించే దిశలో వారి ఆదాయం పెంపుదలకు సామాజిక అవసరాల కొరకు బ్యాంకుల ద్వారా సూక్ష్మ రుణాలు అందించబడుతున్నాయని, 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో 18905 సంఘాలకు రూ.1032.74 కోట్ల రూపాయల లక్ష్యం ఇవ్వడం జరిగిందని, బ్యాంకు లింకేజీ ద్వారా 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో మార్చి 31 2024 తేదీ వరకు 19340 సంఘాలకు రూపాయలు 1144.63 కోట్లు సీసీల్ రుణాలు (110.83 శాతం) అందించడం జరిగిందని బ్యాంక్ అధికారులు తెలిపారు. వ్యవసాయ శాఖలు యాసంగీ 2023 - 24 లో పంటల సాగు ఎకరాలలో వరి సాధారణ విస్తీర్ణం 281619 అని, 2022 - 23లో సాగు విస్తీర్ణం 399818 ఉండగా యాసంగి 2023-2024 లో సాగు విస్తీర్ణం 412073 గా ఉన్నదని, ఒక వంద నలభై ఆరు శాతంగా నమోదయిందని తెలిపారు. మొక్కజొన్న ఒక వంద 32 శాతంగా, శనగ 62 శాతంగా నువ్వులు 60 శాతం గా సజ్జలు 76 శాతం పొద్దు తిరుగుడు పువ్వు 46 శాతంగా ఉన్నదని వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతుబంధు ఏప్రిల్ 25, 2024 వరకు రైతుల సంఖ్య 259937 లకు పంపిణీ చేశామని, ఇప్పటి వరకు మొత్తం 2879. 77 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం సంబంధిత అధికారులను ఎంపీపీ జడ్పిటిసిలు ప్రశ్నలు అడిగారు. స్కానింగ్ సెంటర్ ఆగడాలపై మహిళా జడ్పిటీసీలు జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్, ఇందల్ వాయి జడ్పీటీసీ సుమన, డిచ్ పల్లి జడ్పీ టీసీ దాసరి ఇందిర ప్రశ్నించారు. ఆధారాలు దొరకలేదని డిఎం అండ్ హెచ్ ఓ అనడంతో పాటు కలెక్టర్ దగ్గర ఫైల్ ఉందని సమాధానంతో దాటవేసే ప్రయత్నం చేయగా సమాధానం చెప్పాలన్న జడ్పీ చైర్మన్ విట్టల్ రావు అడగగా ఇంత జరిగాక కూడా స్కానింగ్ సెంటర్ ను సీజ్ ఎందుకు చేయలేదని తీవ్రంగా ప్రశ్నించిన మహిళ జడ్పీ టీసీలు సభలో కొంత సేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. మహిళలపై ఇలాంటి ఘటనలు జరుగుతున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, వెంటనే తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. స్కానింగ్ సెంటర్ లపై చర్యలకు సరిగా సమాధానం చెప్పకపోవడంతో సిగ్గుతో తలదించుకునే పరిస్థితి నెలకొన్నదని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అధికారులపై ధ్వజమెత్తారు. మోర్తాడ్ జడ్పిటిసి రవి ప్రశ్నిస్తూ.. సుంకెట్ గ్రామాల్లో ఇసుకను జీరోకు ఇసుక అంటూనే ఎమ్మార్వో సంబంధిత అధికారులు వేబిల్ కు 500 రూపాయలు వసూలు చేస్తున్నారని, ఈ డబ్బులు ప్రభుత్వం ఖాతాలో జమవుతున్నాయా లేదని అడిగారు. గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వానికి 900 రూపాయలు ఇసుక కోసం వే బిల్ కట్టేవారని, అప్పుడు ప్రభుత్వానికి ఆదాయం వచ్చేదని కానీ ప్రస్తుతం ఇసుకకు ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేకున్నా వే బిల్ కోసం 500 వసూలు చేయడమేందని ప్రశ్నించారు. ఒక రోజుకు దాదాపు 500 వరకు ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తున్నారని వివరించారు. సంబంధిత అధికారి స్పందిస్తూ.. ఈ విషయాన్ని త్వరలోనే ఎంక్వయిరీ నిర్వహిస్తామని, రైతులు, గ్రామస్తులకు అవసరమైన ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తీసుకోవచ్చుని, సమాధానం ఇచ్చారు. భీంగల్ జడ్పిటిసి చౌట్ పల్లి రవి మాట్లాడుతూ.. భీంగల్ పరిసరాలలో గ్రామాలలో గత ప్రభుత్వంలో ఇసుక రిచ్ లు ఏర్పాటు చేసే వారిని ఇప్పుడు అలా కాకుండా ఎక్కడపడితే అక్కడ ఇసుకను అక్రమంగా తరలిస్తూ వ్యాపారం చేస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ట్రాక్టర్ల ద్వారా కాకుండా పెద్దపెద్ద ట్రిప్పర్లతో జెసిపి ద్వారా ఇసుకను తీస్తూ, దూర ప్రాంతాలకు తీసుకెళ్తూ వ్యాపారం చేస్తున్నారని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.మహిళ ఎంపీపీ జడ్పిటిసిలు మాట్లాడుతూ.. మహిళల కోసం ఏర్పాటుచేసిన బస్సులలో గౌరవం ఇవ్వట్లేదని, కండక్టర్, డ్రైవర్లు ఎలా పడితే అలా మాట్లాడుతూ కించపరుస్తున్నారని, బస్సులు కూడా సరైన సమయానికి రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇకనైనా సరైన సమయంలో బస్సులు నడిపి ప్రజలకు సహకరించాలని కోరారు. ఆర్టీసీ మేనేజర్ స్పందిస్తూ.. నిజామాబాదులో రద్దీ ఎక్కువగానే ఉందని, బస్సులు ఉన్నప్పటికీ సరిపోవడం లేదని త్వరలోనే మరికొన్ని బస్సులు పెంచే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఏర్గట్ల మండలం గుమ్మిరియల్ నుంచి హైదరాబాద్ కు బస్సు గతంలో నడుస్తుందని ఇప్పుడు ఆ ట్రిప్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జెడ్పిటిసి వారి దృష్టికి తెచ్చారు. ఆ ట్రిప్పుకు సరైన ఆదాయం లేకపోవడంతో ఆపివేయడం జరిగిందని, త్వరలోనే మళ్లీ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నేను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆర్టీసీ అధికారులను కలిశానని, మా నియోజకవర్గంలో నాలుగు గ్రామాలకు బస్సులు కావాలని అడిగానని ఇప్పటికీ ఆ బస్సులను ఏర్పాటు చేయలేకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఆర్మూర్ షాపింగ్ మాల్ నుంచి 7.5 కోట్ల రూపాయలు వసూలు చేయించామని, మీరు కాదని అంటే నాలుగు బస్సులు కొనుక్కునే వారమని, ఇప్పటికైనా బస్సులు పెంచి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఇందల్వాయి మండలం జడ్పిటిసి గడ్డం సుమన రెడ్డి మాట్లాడుతూ.. ఇందల్వాయి మండలం గన్నారం కు చెందిన రైతు మోహన్ కరెంట్ షాక్ తో మరణిస్తే విద్యుత్ అధికారుల నుంచి ఎలాంటి పారితోషకం అందలేదని గుర్తు చేశారు. ధర్పల్లిలో లైన్మెన్ దాసు పై రైతులు ఇప్పటికే ఫిర్యాదు చేశారని, అతని తీసివేసి లైన్మెన్ నియమించాలని కోరారు. అనంతరం ఎంపీపీ, జడ్పిటిసి లకు జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఉష, ఇతర జిల్లా అధికారుల చేతుల మీదుగా శాలువా పూల మొక్కలతో సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, జిల్లా షెడ్యూల్ కులాల అధికారి శశికళ, విద్యుత్ ఎస్ ఈ రవీందర్ పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ఏఐటీయూసీ లక్ష్యం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బాన్సువాడ సిపిఐ కార్యాలయం ఆవరణలో భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని శనివారం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య హాజరై మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం,కార్మికుల సంక్షేమం కోసం ఏఐటీయూసీ నీ ఏర్పాటు చేసుకొని నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సంఘం ఏఐటీయూసీ అన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు కావాలని లక్షలాదిమంది కార్మికులు ఐక్యం చేసి పోరాడి సంక్షేమ బోర్డు సాధించి పెట్టిన సంఘం ఏఐటీయూసీ అన్నారు.సంక్షేమ బోర్డు ద్వారా నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు అవిశ్రాంతంగా పనిచేస్తున్నామని వారికి లబ్ధి చేకూర్చడంలో ముందున్నామన్నారు.సహజ మరణం పొందిన కార్మికులకు మూడు లక్షల రూపాయలు చెల్లించాలని,యాక్సిడెంట్ అయిన కార్మికులకు 10 లక్షల రూపాయలు చెల్లించాలని,55 సంవత్సరాలు నిండిన సంక్షేమ బోర్డు సభ్యులందరికీ ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.భవిష్యత్తులో సంక్షేమ పథకాలు గెలుపు కార్మికుల పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు..కార్మిక శాఖ జూనియర్ అసిస్టెంట్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ కార్మిక శాఖ ద్వారా భవన నిర్మాణ రంగాల కార్మికులకు వచ్చే ప్రతి లబ్ధిని అర్హులైన కార్మికులకు అందించడానికి సిద్ధంగా ఉన్నామని కార్మికులు ఈ స్కీమును సద్వినియోగం చేసుకోవాలనిలి పిలుపునిచ్చారు.ఈ సభకు ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి దుబాస్ రాములు అధ్యక్షత వహించగా డివిజన్ అధ్యక్షులు శంకర్, ఎల్లయ్య, వల్లెపు గంగాధర్ ,సాయిలు, చిన్నంగారి సురేష్, అంజయ్య, లక్ష్మి, పోచవ్వ జ్యోతి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మహిళ నేత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని 8వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాలు గొట్టే విజయ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత కొంతకాలంగా బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్నానని, తన వ్యక్తిగత కారణాల వల్ల పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

# పోచారం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కల్సిన బోర్లం నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన సందర్భంగా బాన్స్ వాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ని , డీసీసీసీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి లను కలసిన బోర్లం గ్రామ నాయకులు కార్యకర్తలు కే .శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు ,గోపన్ పల్లి సాయిలు, రాజేశ్వర్ గౌడ్, పర్వం రెడ్డి, మన్నె చిన్న సాయిలు, మంద శ్రీనివాస్, సయ్యద్ జలీల్, కే .భరత్, మన్నె రమేష్, సయ్యద్ మెహరాజ్, పూజం జీవన్, కల్సిన వారిలో ఉన్నారు.

# పి.ఎస్.ఆం,పి.బి.ఆర్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన ఏడవ వార్డ్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

నిన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన మాజీ మంత్రి, మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ డి సి సి బి చైర్మన్, బాన్సువాడ నియోజక వర్గం ఇంఛార్జి, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ పోచారం భాస్కర్ రెడ్డి లను హైదరాబాద్ లోని వారి స్వగృహం లో మర్యాద పూర్వకంగా శనివారం కలిసి శుభాకాంక్షలు తెలియ జేయటం జరిగింది. 7వా వార్డ్ కౌన్సిలర్ సరిత నర్సు గౌండ, పి.బి.ఆర్ యువసైన్యం, అధ్యక్షుడు శివసూరి,7వా వార్డ్ సెక్రెటరీ వారాల రమేష్, ఫరూక్, పాల్గొన్నారు.

# రైతులకు రుణవిముక్తి..



**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**రేవంత్ సర్కార్ నిర్ణయంతో అన్నదాతల హర్షాతిరేకాలు**

**సీఎం రేవంత్, ఎమ్మెల్యే నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకాలు**



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

రైతులకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ అన్నారు. శనివారం వర్ధన్నపేట పట్టణంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు చిత్రప టాలకు పాలాభిషేకం చేసి, బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రేవంత్ సర్కార్ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతల హర్షాతిరేకాలు వెల్లివిరుస్తున్నాయని అన్నారు. మే 6, 2022 నాటి వరంగల్ రైతు డిక్లరేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. డిసెంబర్ 12,2018 నుంచి డిసెంబర్ 9,2023 లోపు తీసుకున్న రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీకి మంత్రివర్గం ఆమోదించడం హర్షనీయమన్నారు. తద్వారా 48 లక్షల మంది రైతులకు, రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ సర్కార్ కే దక్కిందన్నారు. ఇది రైతు ప్రభుత్వం అనడానికి ఇదే నిదర్శనమని ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వాన్ని కొనియాడారు. అన్నదాతలకు రుణ విముక్తి కల్పించిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి వర్గానికి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులకు తెలంగాణ రైతుల పక్షాన కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్, మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్, నాయకులు పోశాల వెంకన్న గౌడ్, సిలువేరు శ్రీధర్ యాదవ్, ఐత ప్రవీణ్ కుమార్, పులి శ్రీనివాస్, గుజ్జ రవీందర్ రెడ్డి, అక్బర్, దుబ్బాక శివ, చీటూరి రాజు, సారంగపాణి, వెంకట నర్సు, బంగారు సదానందం, తాళ్లపెల్లి శ్రీనివాస్, ఐత సుధాకర్, ఐత యాకాంతం, జన్ను బిక్షపతి, పాకసుజాత, దేవేంద్ర, జగన్, మసూద్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## తిరిగి తెరుచుకోనున్న అంగన్వాడీ కేంద్రం...

**పిడి ఎంట్రీతో సమస్యకు తాత్కాలిక పరిష్కారం...**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మూతపడ్డ అంగన్వాడీ కేంద్రంపై టైమ్స్ ఆఫ్ వార్త దినపత్రికలో వచ్చిన వార్తకు ఎట్టకేలకు సంబంధిత శాఖ అధికారులు స్పందించారు. మూతపడ్డ అంగన్వాడీ కేంద్రాన్ని తెరిచేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.ఎడపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గత రెండు నెలలుగా మూత పడ్డ అంగన్వాడి కేంద్రాన్ని సోమవారం నుండి తిరిగి ప్రారంబిస్తున్నట్లు జిల్లా ఐసిడిఎస్ పిడి రసూల్ బీ తెలిపారు.బ్రాహ్మణపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో టీచర్ నియామకం గత తొమ్మిది ఏళ్లుగా కోర్టులో వుండడంతో స్థానిక అంగన్వాడి కేంద్రాన్ని గత రెండునెలలక్రితం వరకు ఇంచార్జి టీచర్ల తో కొనసాగించారు.ఈ కేంద్రానికి ఇంచార్జ్ గా వ్యవహరిం చడానికి ఇతర కేంద్రాల టీచర్లు నిరాకరిం చడంతో టీచర్ లేక అంగన్వాడి కేంద్రం గత రెండు నెలలుగా మూత పడింది. దీనిపై ఇటీవల టైమ్స్ ఆఫ్ వార్త దినపత్రికలో "నిర్వాహకులు లేక మూత పడ్డ అంగన్వాడి కేంద్రం... కోర్టు వివాదంతో ఆటకెక్కిన టీచర్ భర్తీ..." శీర్షికతో వచ్చిన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. మూతపడ్డ కేంద్రాన్ని తిరిగి తెరవడానికి శనివారం గ్రామానికి వచ్చిన పీడి గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. కోర్టు తీర్పు వచ్చే వరకు ప్రైవేటుగా టీచర్ ని ఏర్పాటు చేస్తామని, టీచర్ కు నెలసరివేతనం గ్రామస్తులు చెల్లించాలని కోరడంతో గ్రామస్తులు అంగీకరించారు. దీంతో సోమవారం నుండి గ్రామంలో అంగన్వాడి కేంద్రం తిరిగి ప్రారంభం అవుతున్నట్లు పీడి తెలిపారు.ఈ సమావేశంలో ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్టు అధికారిణి జానకి, మండల సూపర్వైజర్ విజయరాణి, మాజీ ఎంపీటీసీ ప్రమీల, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాలో అనుమతులు లేని ఆస్పత్రుల సీజ్


**చౌటుప్పల్ మండలంలో ఆకస్మిక తనిఖీలు ఆరు ఆస్పత్రులను మూసివేసిన అధికారులు..**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో వైద్య ఆరోగ్యశాఖ అనుమతి లేకుండా నిర్వహించబడుతున్న ఆసుపత్రిలో ఫిజియోథెరపీ డాబాకానులపై ఉన్నత అధికారులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసారు.యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పాపారావు ఆదేశానుసారం ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .యశోద, డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్ ,కాటమరాజు చౌటుప్పల్ మండలాల్లోని పలు ఆసుపత్రు లను ఆకస్మికంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ప్రకారము ఆకస్మికతనికి నిర్వహించారు. ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోలేని సాయిరాం ఎముకల ఆసుపత్రి, ప్రియాంకా ఎముకల ఆసుపత్రి, సంజీవిని ఫిజియో థెరపీ ఆసుపత్రి,అర్షమోలల ఆసుపత్రులను సీజ్ చేయడం జరిగిందని జిల్లా ఉప వైద్యా, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తెలిపారు.అర్హత గల డాక్టర్ల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అర్హత లేని డాక్టర్లు ప్రజల జీవితాలతో చెలగాటం ఆడవద్దని తెలి యజేశారు. అర్హత లేని డాక్టర్లు అనుమతి లేని వైద్యశాలలతో ప్రజలకు వైద్యం చేయరాదని హెచ్చరించారు. అలా వైద్యము చేసినచో వారిపైన కఠినమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు.

## జెసిబి ఢీకొట్టడంతో వ్యక్తి మృతి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

జెసిబి ఢీకొట్టడంతో శనివారం నైతం నవీన్(35) అనే వ్యక్తి మృతి చెందాడు. పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, పట్టణంలోని ఆర్కేపీ రోడ్డులో నివాసం ఉండే నైతం నవీన్, అతని భార్య నైతం పద్మ తో కలిసి పట్టణంలోని మెరుగు రాజేష్ దగ్గర కూలి పనులు చేస్తూ, జీవన కొనసాగిస్తున్నారు. శనివారం అటవీశాఖకు సంబంధించిన చెక్ ఢాం నిర్మాణ పనుల కోసం అవసరమయ్యే ఇసుకను ట్రాక్టర్ తో తీసుకువస్తుండగా, దారి మధ్యలో ట్రాక్టర్ బురదలో దిగుబడింది. ట్రాక్టర్ ను జెసిబి సహాయంతో వెలికి తీస్తుండగా, జెసిబి డ్రైవర్ మెరుగు శ్రీనివాస్ జెసిబి వాహనాన్ని అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా, నడపడంతో, ఆకస్మాత్తుగా జెసిబి వెనక్కి వచ్చి, జెసిబి వెనక ఉన్న నైతం నవీన్ కు తగలడంతో నవీన్ తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే నవీన్ ను సంఘటన స్థలం వద్ద ఉన్న వారు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు నవీన్ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు మృతుని భార్య నైతం పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. సంఘటన జరిగిన ప్రదేశాన్ని ఎస్ఐ రాజశేఖర్ పరిశీలించారు. మృతునికి భార్య, నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు కలరు.



## రైతుల రుణమాఫీ నిర్ణయంపై అన్నదాతలు హర్షం

**సోనియా, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**

టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:





వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశానుసారం ఐనవోలు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్ అధ్యక్షతన శనివారం టిపిసిసి ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ రాయపురం సాంబయ్య ఆద్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో రైతుల రూ.2లక్షల రుణమాఫీని చేయాలని నిర్ణయించడంతో తెలంగాణ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలన రైతుల పాలన, ప్రజా పాలన అని, ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీని ఒకే దఫా రూ.31 వేల కోట్ల రూపాయలను ఆగస్టు 15 తారీకు లోపు మాఫీ చేయబడుతుందని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పరిపాలనలో రూ.28 వేల కోట్లు ప్రజలకు రుణమాఫీ చేయడానికి అనేక అవస్థలు పడ్డారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం. రైతు కూలీల ప్రభుత్వం. ప్రజా ప్రభుత్వం. ఇచ్చిన మాట ప్రకారం రూ.31 వేల కోట్ల రూపాయలు మాఫీ చేయడానికి రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు, ప్రజలు, రైతు కూలీలు, మహిళలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు చిత్రపటాలకు కృతజ్ఞతగా పాలాభిషేకాలు, స్వీట్ల పంపిణీ, ఆనందంగా బాంబులు కాల్చి సంబరాలను జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంతిని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మదూరి మల్లేష్ గౌడ్, సీనియర్ నాయకుడు డా.చిర్ర శ్రీనివాస్ గౌడ్, పంతిని గ్రామ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మదూరి రాజు(చిన్న), కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్ అధ్యక్షునిగా శేర్ల అనిల్ కుమార్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



గ్రేటర్ వరంగల్ నగరం 42వ డివిజన్ లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ ఐదవ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం లయన్స్ క్లబ్ లో 8 మంది నూతన సభ్యులుగా వార్షికోత్సవలో సభ్యత్వం పొందారు. అనంతరం నూతన కార్యవర్గంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్ అధ్యక్షునిగా శేర్ల అనిల్ కుమార్, సెక్రెటరీగా కందికొండ కుమారస్వామి, కోశాధికారిగా సిహెచ్ సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీని డాక్టర్. కౌడి చంద్రశేఖర్ ఆర్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు షేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ.... తనపై నమ్మకంతో అప్పగించిన అధ్యక్ష పదవికి న్యాయం చేస్తానని పేర్కొనాన్రు. రాబోయే రోజుల్లో పర్యావరణానికి, ఆకలితో బాధపడుతున్న ప్రజలకు, కంటి చూపుతో బాధపడుతున్న షుగర్ వ్యాధిగ్రస్తులకు, క్యాన్సర్ బారిన పడిన శిషువులకు సంబంధించిన కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు, నిర్వహించి, రాబోయే సంవత్సరంలో 45 వేల మంది ప్రజలకు న్యాయం చేకూరేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్ ఎన్. వెంకటేశ్వరరావు, ఇనాగరేషన్ ఆఫీసర్గా డాక్టర్. చంద్రశేఖర్ ఆర్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లయన్ ఎన్.సుధాకర్ రెడ్డి, జి.సురేష్ కుమార్, కే. సుభాష్, హబీబ్, నివేదిత రెడ్డి, డాక్టర్ జి.రాము, డాక్టర్ ఏ.రాజగోపాల్, చందా మనోహర్, లయన్ బరుపాటి. రవి, ఎండి యాకుపాషా తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ (నీట్) లీకేజీ ఘటనకు మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు**




టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:

దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు డిమాండ్ చేశారు.శనివారం హనుమకొండలోని అశోక సెంటర్ లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ, విద్యార్థులు ప్లే కార్డ్స్ చేతపట్టి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ..... నీట్ పేపర్ లీకేజీ మీద ప్రధానమంత్రి మోడీ స్పందించాలని, నీట్ బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని, సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టాలని, పేపర్ లీకేజీకి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ను వెంటనే రద్దు చేయాలని, పేపర్ లీక్ అయిన రాష్ట్రాలలో నీట్ పరీక్ష మళ్లీ రీ కండక్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నేడు శాంతియుతంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఇంటి ముట్టడించిన పి.డి.ఎస్.యు. ఇతర విద్యార్థి సంఘ నాయకులపై ఎలాంటి కేసులు నమోదు చేయకుండా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. నాయకులు వై.దీపక్ మహేంద్ర, ఏ. గోపీచంద్, వి.రాజు, సాయి చరణ్, నాని, గణేష్, శృతి, అనిత, ప్రణవి, కీర్తిక, కృషిక, అనిత, స్పందన, ప్రియ, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం మినీ ఫంక్షన్ హాల్ కోసం స్థల సేకరణ

టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో శనివారం రెడ్డి సంక్షేమ సంఘ భవనము (మిని ఫంక్షన్ హాల్) నిర్మాణం కోసం 10 గుంటల భూమిని ఏర్పాటు చేశారు. మైలారం బస్ స్టాప్ ఖమ్మం హైవే రోడ్డు సెల్ టవర్ క్రింద స్థలాన్ని సంగ సభ్యులందరూ నిర్ణయం తీసుకుని కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు పరుపాటి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు తుమ్మ భూపాల్ రెడ్డి, కార్యదర్శి ఈదులకంటి మహేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రంగారెడ్డి, కోశాధికారి పరుపాటి కిరణ్ కుమార్ రెడ్డి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (23-06-24]FFf_times of varha main (13-2).qxd 6/23/2024 6:48 AM Page 7



## దేశానికి రైతే రాజు కావాలి

### వందేమాతరం వ్యవస్థాపకులు రవీందర్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:





ఏరువాక పౌర్ణమి రైతు పూజోత్సవం సేంద్రియ గో ఆదారిత వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం వందే మాతరం ఫౌండేషన్ ఆది గురు భారత సంఘం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం గో ఆధారిత ఉత్పత్తులను ప్రపంచానికి ప్రతి రైతు అందించ వలసిందిగా ఈ సంకల్పాన్ని ముందుకు తీసుకెలుతున్న రైతులని ఏకం చేసి, మార్గదర్శనం చేస్తున్నా ఆదిగురు భారత సంఘం సేవలను సమర్థించాలి అని అన్నారు. వందేమాతరం ఫౌండర్ రవీందర్ రావు, ప్రతి రైతు సేంద్రియ గో ఆదారిత వ్యవసాయం ఇంటి పంటలను పండించుకొని ఉపయోగించుకోవాలని, సంకల్పంతో ఆదిగురు భారత సంఘం ముందుకు వెళుతుంది. ఈ దేశానికి రైతే రాజు కావాలని అన్నారు. గోపి మాధవ్ ఫౌండర్ ఏరువాక పౌర్ణమి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన రైతులకు గో ఆధారిత నిపుణులు రంజాన్ రమేష్, నాగభూషణం, కృష్ణారావు, కిరణ్ కుమార్ మార్గద ర్శనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, విద్యార్థిని, విద్యార్థులు (200 మంది) పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో హెల్త్ హబ్!

(మొదటి పేజీ తరువాయి)..



ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. బాలకృష్ణ మాట్లాడుతూ, అడిగిన వెంటనే పెండింగ్‌లో ఉన్న ల్యాండ్ లీజును పొడిగించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలన్నారు. ఆస్పత్రి మీద నమ్మకంతో ప్రభుత్వాలు తమకు సాయం చేస్తున్నాయని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకొనేలా పని చేస్తామని చెప్పారు. ఆస్పత్రి ఈ స్థాయికి చేరుకోవడానికి ఎందరో దాతలు సహాయ సహకారాలు అందించారన్నారు. త్వరలోనే సేవలను మరింత ఎక్కువ మందికి చేర్చడానికి విస్తరిస్తామని చెప్పారు. సీఈవో డాక్టర్ కృష్ణయ్య, ట్రస్టు బోర్డు సభ్యులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు, నామా నాగేశ్వరరావు, ఎం.భరత్, జేఎసఆర్ ప్రసాద్, డైరెక్టర్ టీఎస.రావు పాల్గొన్నారు. ఆస్పత్రి దాతలైన ఎస్‌బీఐ, ఎల్ఐసీ, దివ్య శక్తి ఇండియా, అంకుర్, ఐవోసీ, జనచైతన్య హౌసింగ్, టయోట్సు రేర్ ఎర్త్ ఇండియా లిమిటెడ్, క్రిటికల్ రివర్ టెక్నాలజీస్ లిమిటెడ్, లియోపిలిజేషన్ సిస్టం ఇండియా లిమిటెడ్, కోర్ కార్బన్ లిమిటెడ్ ప్రతినిధులను మెమెంటోలతో సత్కరించారు.

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### రాష్ట పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి



ఐ.డి.ఓ.సి లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన ముఖ్య అతిదిగా రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసనసభ సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మునిసిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పాల్వాయి రాం మోహన్ రెడ్డి లతో కలిసి సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజల సమస్యలను పరిష్కరించేలా సమీక్షలు నిర్వహించి, టార్గెట్ లను నిర్దేశించుకొని పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు న్యాయంగా లబ్ధిదారులకు అందేలా, స్మార్ట్ గా ఆలోచించి టెక్నీకల్ గా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ఉత్తమ విద్యను అందించే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రతీ పాఠశాలలో మత్తు పదార్థాల పై అవగాహన తరగతులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఐ.టి.డి.ఏ పరిధిలోని మండలం కేంద్రాలలో గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలో ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలో చుట్టు పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని, రోజు వారీగా హాస్టళ్లను తనిఖీ చేయాలని , అదేవిధంగా ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించి విద్యాబోధన, నాణ్యమైన భోజనం అందించాలని, సరకుల అక్రమ రవాణా జరుగకుండా కఠినంగా వ్యవహరించి అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాలపై దృష్టి సారించి జిల్లాలోని టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని, ఎరువుల, విత్తనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా సాంక్షన్ అయి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, ఎక్కువగా పెండింగ్ ఉన్న పనులలో కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. కల్వర్టు నిర్మాణ పనులకు ఆటంకం కలుగకుండా ఫారెస్టు డిపార్ట్మెంట్ సమన్వయం తో పనుల పూర్తికి సహకరించాలని అన్నారు. సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ పాఠశాలల్లో పరిశుభ్ర వాతావరణం, నాణ్యమైన ఆహారం పిల్లలకు అందించాలని, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల ద్వారా మొక్కలు అందుబాటులో ఉంచుకొని, గ్రామానికి చివరలో పండ్ల మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళ ఆర్థికాభివృద్ధి కోసం మహిళా సంఘాలకు ప్రభుత్వం ద్వారా ఆమోదించిన యూనిట్లకు బెనిఫిషరీస్ గుర్తింపు త్వరగా జరగాలని అన్నారు. జిల్లాలో మహిళా క్యా%శీ%టీన్ లను ప్రారంభించడానికి అనువైన స్థలాలను గుర్తించాలని అన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడేందుకు వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అధికారులు అందించాలన్నారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, నిరంతరం గస్తీ నిర్వహించాలని, గంజాయి కేంద్రాలను గుర్తించాలని అన్నారు. చిన్న పిల్లలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ తయారు చేసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పోలీసు అధికారులకు సూచించారు. ఎం.పి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, గవర్నమెంట్ దవాఖాన కు వచ్చే రోగులతో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, డాక్టర్లు పేషేంట్లకు జబ్బులకు తగ్గట్టుగా మందులుగాని, ట్రీట్మెంట్ గాని ఇవ్వాలని మోతాదుకు మించి డోసు ఇవ్వకూడదని అన్నారు. అధికారులు స్కానింగ్ సెంటర్ల పై నిఘా పెట్టాలని, తనిఖీలు నిర్వహించాలని, మేల్, ఫీమేల్ నిష్పత్తి పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు.ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ మాట్లాడుతూ జిల్లాలోని పలు మండలాలో ట్రాన్స్కో అధికారులు వ్రేలాడే కరెంటు తీగలను సరిచేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ప్రమాదవశాత్తు జరిగే మరణాలను నివారించాలని, నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ఏమేమి పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందో అవగాహన కల్పించాలని, భూ పరీక్షల నమూనాలను సేకరించాలని అన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి స్కీం ఎక్కువ మందికి లబ్దిచేకూరేలా చూడాలని మంత్రిని కోరారు.ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూఅధికారులు సామాజిక భాద్యతో పనిచేయాలని విద్య, వైద్యంపై నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి అవసరాలను తీర్చాలన్నారు. రౌడీ షీటర్లపై, భూకబ్జా దారులపై ఉక్కుపాదం మోపాలని, ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లా లో క్రైమ్ రేటును తగ్గించాలని అన్నారు.మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ గ్రామాల్లో నర్సరీలలో ఉన్నటువంటి పండ్ల మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ అవసరాలకు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అవసమైన పనులను చేపట్టాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి గ్రామానికి అవసరమైన పనులను ఆమోదించి పనిచేయాలని అన్నారు. జిల్లాలో సికిల్ సెల్ వ్యాధి బారిన పడిన వారిని ప్రత్యేక దృష్టితో తగు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన పరచాలని అన్నారు. గ్రామాల్లో క్యాంపులను నిర్వహించి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. వైద్యులు హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్థులకు ఆరోగ్య పరమైన పలు సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ గ్రామాలలో వర్షాకాల ప్రభావం వలన ప్రజలు జబ్బుల బారిన పడకుండా అధికారులు త్రాగునీరు, పరిశుభ్రతపై ద్రుష్టి సారించాలని మండల వైద్య కేంద్రాలలో ఎప్పటికప్పుడు అవసరమైన మందులు అందుబాటులో ఉండే విధంగా వైద్యాధికారులు చూసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా లోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల చదువుపట్ల ప్రత్యేక దృష్టి సారించామని, ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అన్ని మౌలికమైన,వసతులతో కూడిన విద్యా బోధన, పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, జిల్లాలో పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ఉత్తమంగా వచ్చాయని, అదే విధంగా పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగిందని, మహిళల ఆర్థిక అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాలలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించామని, అంగన్ వాడీ లు, నర్సరీలలో పండ్ల చెట్లను పెంచేలా చర్యలు తీసుకుంటామని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందని, గ్రామాలలో ప్రత్యేక అధికారులతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ బత్తిని విశాల్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, జెడ్పీ ఇంచార్జి సీ.ఈ.ఓ నర్మద, పంచాయతీ రాజ్ ఎస్.ఈ సురేష్ వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నాళ్ళీ.. కడుపు కోతలు..?

### మాతృమూర్తులకు తప్పని ప్రసవానంతర వెతలు..!

### సిజేరియన్ల వైపు మొగుచూపుతున్న కొన్ని ప్రయివేట్ ధవాఖానాలు..?

### ధనార్జనే ధ్యేయంగా మరికొన్ని ప్రయివేట్ ఆసుపత్రుల తీరు...?

### కడుపు కోతలకు ఆద్యం పోస్తున్న మూఢ నమ్మకాలు, ముహుర్తాలు, చూసి సిజేరియన్ల వైపు మొగ్గు చూపుతున్న నాగరిక సమాజం..!

### కోతలకు కత్తెర పడాల్సిందే అంటున్న విద్యావంతులు వైద్య నిపుణులు..?

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



నేటి ఆధునిక కాలంలో సహజ ప్రసవాలు అనేవి మాత్రం చాలా అరుదైపోయాయి ముహూర్తాన్ని చూసి గర్భాన్ని కోసి బిడ్డను బయటకు తీసే సిజేరియన్ ప్రసవాలు సర్వసాధారణం అయిపోయాయి ఈ రోజుల్లో సహజ ప్రసవాలు అనేవి మాత్రం ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే కనిపిస్తున్నాయి ఇందుకు భిన్నంగా ప్రైవేటు ఆసుపత్రులలో సిజేరియన్ కాన్పులు అధికంగా ఉంటున్నాయి ప్రపంచంలో ఒక ప్రాణిని సృష్టించాలి అంటే కేవలం ఇద్దరికీ మాత్రమే సాధ్యం. ఒకటి దైవం దైవం రెండు అమ్మ నవమాసాలు మోసి బిడ్డకు జన్మనివ్వడంతో పాటు తల్లి తాను కూడా పునర్జన్మ పొందుతుంది ప్రసవ సమయంలో ముఖ్యంగా సహజ ప్రసవంలో తల్లి పడే ప్రసవ వేదన నరకంగా ఉంటుంది అయితే బిడ్డ పుట్టిన తర్వాత ఆ కష్టాన్ని మర్చిపోతారు మాతృమూర్తులు. అయితే నేటి ఆధునిక కాలంలో సహజ ప్రసవాలు అనేవి మాత్రం చాలా అరుదైపోయాయి గర్భాన్ని కోసి బిడ్డను బయటకు తీసేసే సిజేరియన్ ప్రసవాలు అత్యంత సహజమైపోయాయి కారణం ఏమిటంటే కార్పొరేట్ హాస్పిటల్లో పెరిగిపోయిన వ్యాపార ధోరణి వలన ఇలాంటి పరిస్థితి దాపురించిందని చెప్పవచ్చు ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనం ప్రకారం ప్రపంచంలో జరిగే ప్రతి ఐదు ప్రసవాల్లో ఒకటి సిజేరియన్ పద్ధతిలో జరుగుతుంది అంటే దాదాపు ఎక్కువ శాతం సిజేరియన్ కాన్పులు జరుగుతున్నాయని విమర్శ ఇదే రీతిలో కొనసాగితే 2030 కల్లా సిజేరియన్లు ఇంకా పెరగవచ్చునని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనం వెల్లడిస్తోంది ఆరోగ్య సర్వే తాజా నివేదిక ప్రకారం చూస్తే ప్రభుత్వం ఆసుపత్రులలో తప్పనిసరి పరిస్థితుల్లో చేసే సిజేరియన్లు తక్కువ శాతం మాత్రమే ఉండగా ప్రైవేట్ ఆస్పత్రిలో మాత్రం ఇందుకు భిన్నంగా ఉండటం గమనార్హం వైద్య పరంగా ఇబ్బందులు ప్రసవ సమయంలో తల్లికి కానీ బిడ్డకు గాని ప్రమాదం ఉంది అన్నప్పుడు మాత్రమే సిజేరియన్ ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నా కొందరు మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరించడం పట్ల పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. సిజేరియన్ కాన్పుల వలన కలిగే దుష్ప్రభావాలు దీర్ఘకాలం పాటు ఉ ంటాయి. ఈ విషయంలో ప్రపంచం అంతట స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయి. వాటిని దృష్టిలో ఉంచుకొని సిజేరియన్ చేయాలా సహజ ప్రసవమా అనేది నిర్ణయించాల్సి ఉంటుందని నిపుణుల అభిప్రాయం. వయసు పైబడిన తర్వాత సంతానానికి ప్రయత్నించే వారి విషయంలో మరియూ తల్లికి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నప్పుడు,లేదా గర్భాశయంలో బొడ్డుతాడు సమస్య వంటివి ఉన్నప్పుడు లేదా బిడ్డ అడ్డం తిరిగిన సమయంలో కృత్రిమ పద్ధతిలో గర్భం దాల్చిన వారి విషయంలో మరికొన్ని అత్యవసర సందర్భాల్లో మాత్రమే వైద్యులు సిజేరియన్ పద్ధతిని ఎంచుకోవాల్సి ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఈ సమస్యలేవీ లేనప్పటికీ కూడా సిజేరియన్ శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి కారణం ఏమిటంటే పూర్వం ఉ మ్మడి కుటుంబాల్లో ఇంట్లో ఉన్న పెద్దవాళ్లు గర్భిణీ ప్రసవానికి మానసికంగా శారీరకంగా సిద్ధం చేసేవారు ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ దాదాపు అంతరించి పోయినట్టే వ్యక్తిగత కుటుంబాలలో మా బిడ్డ సున్నితంగా పెరిగింది నొప్పులు తట్టుకోలేదంటూ తల్లిదండ్రులు, మా ఆవిడ కష్టపడడం చూడలేను అంటూ భర్తలు, ఈ హడావిడి చూసి నేను నొప్పులు భరించలేనంటూ గర్భిణులు, వ్యవహరించడం శోచనీయం కొన్ని సందర్భాల్లో వైద్యులు సహజ ప్రసవం కోసం ప్రయత్నం చేస్తూ ఉన్నప్పటికీ కూడా వారిపై ఒత్తిడి తెచ్చి సిజేరియన్ చేయించే కేసులే అధికమని చెప్పవచ్చు, అయితే కొన్ని ప్రైవేటు వైద్యశాలలో కూడా సహజ ప్రసవం కోసం చివరి వరకు ప్రయత్నం చేసే వైద్యులు ఉన్నారు ఈ తరహా ఘటనల నుండి బయటపడడానికి వైద్యులు తమను తాము రక్షించుకోవడానికి సిజేరియన్ కూడా ఎంచుకోవడం జరుగుతుందని కొందరి వాదన, కేవలం కాసుల కోసమే కడుపు కోతలు చేస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ కూడా లేకపోలేదు. ప్రస్తుత కాలంలో మనకు తెలిసిన వారిని ఎవరినైనా ప్రసవం గురించి ప్రస్తావిస్తే నార్మల్ డెలివరీ అనే సమాధానం చాలా అరుదుగా వినిపిస్తుంది. వర్తమాన సమాజంలో తల్లిదండ్రులు మాత్రం బిడ్డలను అపురూపంగా చూస్తూ గర్భవతిగా ఉన్న సమయంలో కాళ్లు కూడా కింద పెట్టకుండా పెంచుతారు. మధ్యతరగతి వర్గం వారు ప్రసవం కోసం వ్యాపారాత్మక ధోరణి ఊపిరిగా కొనసాగుతున్న కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయి స్తున్నారనేది జగమెరిగిన సత్యం అయితే ప్రైవేటు ఆసుపత్రులలో కూడా కొందరు వైద్యులు సహజ ప్రసవం కోసం ఎదురుచూస్తూ ఉన్నప్పటికీ కూడా తల్లిదండ్రులు, బంధువులు వల్ల వైద్యులపై ఒత్తిడి చేసి సిజేరియన్ చేస్తున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. సిజేరియన్ తో పోలిస్తే సహజ ప్రసవంలోనే బిడ్డకి తల్లికి ఎక్కువ ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. సిజేరియన్ శిశువులు తల్లులు కూడా అనేక రుగ్మతల తో బాధపడుతున్నట్లు నిరూపితం అయింది. అనేక సందర్భాల్లో సిజేరియన్ వలన ప్రసవ వేదన ఉ ండదు అని భావిస్తున్నారు. తప్ప దానివలన దీర్ఘకాలంలో ఇన్ఫెక్షన్లు వంటివి విజృంభించే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నప్పటికీ మార్పు రావడం లేదు సిజేరియన్ ప్రసవం కోసం చేసిన గాటు విచ్ఛిన్నమవడం, హిస్టేక్టమి, తదితర సమస్యలతో పాటు కొన్ని సందర్భాల్లో ప్రాణాంతక పరిస్థితులు తల ఎత్తవచ్చునని అభిప్రాయాలు ఉన్నాయి. మొదట ప్రసవం సిజేరియన్ అయితే రెండో ప్రసవం తప్పనిసరిగా సిజేరియనే అవుతుంది.అయితే ఎక్కువగా గర్భాశయ సమస్యలు సిజేరియన్ అయిన మహిళల్లోనే కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. అయినప్పటికీ ఈ దుష్పరిణామాలను గ్రహించక ఎక్కువ మంది సిజేరియన్ బాట పడుతున్నారు. ఈ పరిణామాలు దృష్టిలో ఉంచుకొని పాశ్చాత్య దేశాలు ఎక్కువగా సహజ ప్రసవం వైపే మొగ్గు చూపుతున్నాయి. అదే సమయంలో మన దేశంలో మాత్రం రోజురోజుకు సిజేరియన్ ప్రసవాలు మాత్రం పెరిగిపోతున్నాయి. పురిటి నొప్పులు ఆలస్యం అయితే సిజేరియన్ తప్పనిసరి కాదంటూ 2018 ఆరోగ్యశాఖ మార్గదర్శకాలను ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసింది. దీనితో పాటు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులు అన్నింటిలో జరిగే ప్రసవాలపై ఆడిట్ ద్వారా సిజేరియన్ ల నియంత్రించవచ్చునని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలను పాటించగలిగినట్లయితే కొంతవరకు సిజేరియన్ ప్రసవాలను అడ్డుకట్ట వేయవచ్చు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిజేరియన్ చేసే సందర్భంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు హాస్పిటల్స్ అవలంబించవలసిన మార్గదర్శకాలను తెలపడమే కాకుండా వాటిని క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో అమలు అమలు పరచగలిగే విధంగా చర్యలు చేపడితే సత్ఫలితాలు సాధించడం పెద్ద కష్టమేమీ కాదు ప్రధానంగా ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కచ్చితంగా గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యులు ఉండేలా చర్యలు చేపట్టగలిగితే ప్రైవేటు హాస్పిటల్లో ప్రసవాలు తగ్గిపోతాయి. ప్రధానంగా సిజేరియన్ ప్రసవాలు వలన ఎదురయ్యే ఆరోగ్య సమస్యల గురించి విస్తృత ప్రచారం ఇవ్వాలి గర్భిణులకు నిపుణులైన వైద్యుల చేత పూర్తి అవగాహన కల్పించాలి. అప్పుడే సహజ ప్రసవాలు సాధ్యమవుతాయి. మాతృమూర్తులకు ప్రసవానంతర వెతలు సమస్య పోతాయి. అని విమర్శకుల అభిప్రాయం.

## నిరుపేద ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ :

పుల్లూరి పెయింట్స్ అధినేత, సంఘ సేవకులు పుల్లూరి మధు ఆధ్వర్యంలో వరంగల్ పాపయ్య పేట చమన్ ప్రాంతంలోని పుల్లూరి పెయింట్స్ దుకాణం వద్ద బక్రీద్ సందర్భంగా 11 మంది ముస్లిం నిరుపేద, ఒంటరి మహిళల కుటుంబాలకు స్వయం ఉపాధి కల్పించడం కోసం కుట్టు మిషన్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్యవైశ్య సత్రం అధ్యక్షులు, ఆర్యవైశ్య జాతీయ నాయకులు గట్టు మహేష్ బాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వల్లాల శైలజ, బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దం నరేష్ పటేల్, గట్టు అరవింద్, పుల్లూరి వంశీ, సయ్యద్ హైమద్, థాహర్, ముజీబ్, ఇమామ్, అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)..

మూసీ రివర్ ఫ్రంట్‌కు నిధులు కేటాయించాలని కోరామని భట్టి విక్రమార్క అన్నారు.

### ద్రవ్యోల్బణం తో పాటు అన్ని రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలపై సూచనలు

రాష్ట్రాల మూలధన వ్యయానికి ప్రత్యేక ఆర్థిక సహాయం పథకాన్ని సంవత్సరానికి రూ. 2.5 లక్షల కోట్లకు పెంచి పథకాన్ని కొనసాగించాలని, ఈ పథకంలో కేంద్ర ప్రాయోజిత పథకాలకు బ్రాండింగ్ వంటి షరతులు, ఇతర పరిమితులు లేకుండా నిధులను విడుదల చేయాలన్నారు. వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలను పున: సమీక్షించి, అనవసరమైన పథకాలను తొలగించి, ఆప్షనల్‌గా కొత్త పథకాలను ప్రవేశపెట్టాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న అత్యవసర సవాళ్లలో పెరుగుతున్న నిరుద్యోగం మరియు ఆదాయ పంపిణీలో అసమానతలు ప్రధానమైనవి. ఈ బడ్జెట్‌లో ఈ రెండు సమస్యలపై కొత్త పథకాలను ప్రవేశపెట్టి వాటికి ఎక్కువ నిధులను కేటాయించాలని కోరారు. భారత యువత నైపుణ్య స్థాయి నిరుద్యోగంతో సంబంధం ఉన్న ప్రధాన సమస్య. వారికీ ఉద్యోగ అవకాశాలు అందించడానికి నూతన నైపుణ్యాలలో శిక్షణ,నైపుణ్యాలను మెరుగుపరచడం అవసరం. రాష్ట్రాలలో ఉన్న పారిశ్రామిక శిక్షణ సంస్థలను ప్రత్యేక ఆర్థిక సహాయంతో ఆధునీకరించాలన్నారు. రాష్ట్రాలకు ఆర్థిక సంఘాల సిఫార్సుల ప్రకారం పన్ను విభజనలో వారి వాటా తగ్గింది. సెస్‌లు, సర్ ఛార్జీల ద్వారా సేకరించిన మొత్తం పెరగడం వల్ల రాజ్యాంగ సంస్థల సిఫార్సులు మాత్రమే కాకుండా రాష్ట్రాల ప్రయోజనాలను కూడా ప్రభావితం చేసింది. అందుకని, మొత్తం పన్ను ఆదాయానికి శాతం గాను సెస్‌లు, సర్ ఛార్జీల వాటా 10 శాతం మించకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని, బడ్జెట్ ప్రవేశ పెట్టే సమయంలోనే రాష్ట్రాలకు నికర రుణ పరిమితిని సీలింగ్‌ని తెలియజేయాలి, తద్వారా రాష్ట్రాలు అభివృద్ధి కార్యక్రమాలపై తమ వనరులను సమర్థవంతంగా ఖర్చు చేసేలా ప్రణాళికలు రూపొందించుకోగలుగుతాయన్నారు.

### తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అంశాలు

తెలంగాణ రాష్ట్రం,అనేక రంగాలలో గొప్ప పురోగతిని సాధించడంతో పాటు, జాతీయ ఆర్థిక వ్యవస్థకు విలువైన భాగస్వామిగా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో తక్షణమే పరిష్కారం అవసరమైన సమస్యలను ఎదుర్కొంటోంది. ఇతర రాష్ట్రాల మాదిరిగా, మా రాష్ట్రం రెండు ప్రధాన సమస్యలను ఎదుర్కొంటోంది: కేంద్ర ప్రాయోజిత పథకాల (సిఎస్‌ఎస్) కింద విడుదలయ్యే నిధుల తగ్గింపు , కేంద్ర పన్నుల వాటాను పంచుకునే ఆర్థిక సంఘం సూత్రం. కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను అన్ని రాష్ట్రాలకు జనాభా నిష్పత్తి ప్రకారం విడుదల చేయాలి,

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
23-06-2023



## ట్రాక్టర్‌కు తగిలి వృద్ధురాలు మృతి

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ



మండల పరిధిలోని తుంగారం గ్రామంలో శనివారం ఆగి ఉన్న ట్రాక్టర్ కు తగిలి అప్పికుంట్ల ముత్యం (70) అనే వృద్ధురాలు మృతి చెందింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... వృద్ధురాలు ముత్యం కు గత కొన్ని సంవత్సరాలుగా కంటిచూపు మంద గించింది. ఈ క్రమంలో గ్రామంలో మరో వీధిలో నివాసం ఉంటున్న కొడుకు ఇంటికి ముత్యం వస్తుండగా రోడ్డు పక్కనే ఆగి ఉన్న ట్రాక్టర్ తగిలి కింద పడింది. ఈ ప్రమాదంలో వృద్ధురాలి తల రోడ్డుకు బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కొడుకు వెంకటేశ్వర్లు ఫిర్యాదుతో చంద్రుగొండ ఎస్సై మాచినేని రవి కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## బైండోవర్ కేసులు నమోదు

**ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**ఆప్కారి ఎస్సై రమేష్ హెచ్చరిక**

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ



ప్రభుత్వం నిషేధించిన గుడుంబా తయారు చేస్తూ ఆప్కారి అధికారులకు పట్టుబడిన పలువురిపై రెవిన్యూ కార్యాలయంలో బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆప్కారి ఎస్సై రమేష్ తెలిపారు. శనివారం చంద్రుగొండ రెవిన్యూ కార్యాలయంలో ఆప్కారి అధికారులు ప్రవేశపెట్టిన ముగ్గురు వేక్తులపై తహశీల్దార్ కం మెజిస్ట్రేట్ బి సంధ్యారాణి బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆప్కారి శాఖ ఎస్సై రమేష్ మాట్లాడుతూ... ఇటీవల మండల పరిధిలోని సుంకర బంజర టేకుల బంజర గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు నిషేధిత గుడుంబా తయారీకి సంబంధించిన బెల్లం, పటిక, నిలువలు చేయడంతో నమ్మదగిన సమాచారం రావడంతో దాడులు చేసి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే పట్టుబడిన ముగ్గురిని నేడు మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి బైండోవర్ కేసులో నమోదు చేయడం జరిగిందన్నారు. బైండోవర్ కేసులు నమోదైన వ్యక్తులు సంవత్సరం పాటు తిరిగి మళ్లీ గుడుంబా తయారీకి ప్రయత్నాలు చేస్తే అట్టి వారిపై రూ లక్ష రూపాయలు జరిమానా, జైలు శిక్షతో పాటు, శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.. కావున ప్రభుత్వం నిషేధించిన గుడుంబాను ఎవరు తయారుచేసిన అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కారి కానిస్టేబుల్ శ్రావణి, కృష్ణవేణి, పాల్గొన్నారు.

## జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ !

(మొదటి పేజీ తరువాయి)..



పరిమితిని కౌన్సిల్ సిఫారసు చేసిందని అన్నారు. సిజిఎస్టి ప్రీ-డిపాజిట్‌కు అప్పీలేట్ అథారిటీ ముందు అప్పీల్‌ను దాఖలు చేయడానికి గరిష్ట మొత్తం రూ. 25 కోట్ల నుండి రూ. 20 కోట్లకు తగ్గించునట్లు తెలిపారు. తక్కువ పన్ను చెల్లింపుదారులకు సహాయం చేయడానికి, కౌన్సిల్ 2024-25 కోసం రిటర్న్‌లను దాఖలు చేయడానికి జిఎస్టిఆర్4 కోసం జూన్ 30న సిఫారసు చేసిందని అన్నారు. ఫేక్ ఇన్‌వాయిస్‌లను దశల వారీగా తనిఖీ చేయడానికి బయోమెట్రిక్ ప్రామాణీకరణ పాన్-ఇండియా అందుబాటులోకి వస్తుందని చెప్పారు.

### జీఎస్టీ తగ్గింపు

"ఉక్కు, ఇనుము, అల్యూమినియం వంటి అన్ని మిల్క్ క్యాన్‌లపై జిఎస్టి 18 నుండి 12 శాతానికి తగ్గిస్తూ మండలి సిఫార్సు చేసింది. అయితే వాటిని ఎక్కడ వాడినా ఆ రేటు వర్తిస్తుంది. ఎటువంటి వివాదాలు తలెత్తవు. అన్ని అట్టపెట్టెలు (కార్టన్ బాక్సులు), ముడతలు లేని కాగితం లేదా పేపర్ బోర్డు రెండింటిపై ఏకరీతి జిఎస్టి రేటును 18 నుంచి 12 శాతం తగ్గించినట్లు కౌన్సిల్ సిఫార్సు చేసింది. ఇది ప్రత్యేకంగా హిమాచల్ ప్రదేశ్, జమ్మూకాశ్మీర్ లో యాపిల్ పెంపకందారులకు సహాయం చేస్తుందని కౌన్సిల్ కూడా స్పష్టం చేసింది. ఫైర్ వాటర్ స్ప్రింక్లర్‌లతో సహా అన్ని రకాల స్ప్రింక్లర్‌లపై జీఎస్టీని 18 నుండి 12 శాతానికి తగ్గిస్తూ సిఫారసు చేసింది" అని పేర్కొన్నారు. అన్ని సోలార్ కుక్కర్లపై 12 శాతం నిర్ణయించినట్లు తెలిపారు. భారతీయ రైల్వే సామాన్యులకు అందించే సేవలు, ప్లాట్‌ఫారమ్ టిక్కెట్ల విక్రయం, రిటైరింగ్ రూమ్‌లు, వెయిటింగ్ రూమ్‌ల సౌకర్యం, బ్యాటరీతో నడిచే కార్ల సేవలను జీఎస్టీ నుంచి మినహాయించినట్లు పేర్కొన్నారు. ఇంట్రా-రైల్వే సరఫరాలకు కూడా మినహాయింపు ఇవ్వబడుతుందని అన్నారు. విద్యా సంస్థల పరిధిలో ఉన్న విద్యార్థుల కోసం హాస్టళ్లకు ఇప్పటికే మినహాయింపు ఉంది. ఇప్పుడు విద్యాసంస్థల్లో లేని విద్యార్థుల కోసం ఉన్న హాస్టళ్లకు కూడా జీఎస్టీ నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఎరువులపై జీఎస్టీ తగ్గించాలనే అభ్యర్థన గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ (జిఒఎం) పంపారు. ప్రస్తుతం ఎరువులపై 5 శాతం జీఎస్టీ ఉంది. దీనినిజీరో జీఎస్టీ స్థాయికి తీసుకురావాలని ఎరువుల పరిశ్రమ డిమాండ్ చేస్తోంది. గతేడాది అక్టోబర్ 7న చివరిసారిగా జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరిగిన విషయం తెలిసిందే. ఆ సమావేశంలో క్యాసినో, గుర్రపు పందేలు, ఆన్‌లైన్ గేమింగ్‌కు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆ తర్వాత జరగాల్సిన కౌన్సిల్ భేటీని, కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకూ వాయిదా వేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మరోసారి నిర్మలా సీతారామన్ బాధ్యతలు చేపట్టారు. దీంతో కౌన్సిల్ మీటింగ్‌ను నిర్వహించారు.

# పేదలను దోచుకుంటున్న ప్రైవేట్ విద్యా సంస్థలు

**మధ్య తరగతికి కుటుంబాలకి దూరమైన ప్రైవేట్ విద్యా**

**ప్రైవేటు విద్యాసంస్థల అధిక ఫీజుల మీద ప్రభుత్వం చర్య తీసుకోవాలి**

**బీజేపీ జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

జిల్లావ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజులు మోపుతూ మధ్యతరగతి ప్రజలకు విద్యను దూరం చేస్తూ ఉన్నాయని బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై పలు విమర్శలు చేశారు. కేజీ టు పీజీ ఉచిత విద్యా అని చెప్పి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఆ పథకాన్ని అమలు చేయకుండా విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు తరలి వెళ్లే విధంగా ప్రయత్నాలు చేయకుండా ప్రచారానికి ప్రగాల్భాలకు మాత్రమే పోతూ ప్రైవేటు విద్యాసంస్థలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా, అధిక ఫీజులు, బస్ చార్జీలు, యూనిఫాం చార్జీలు, పుస్తకాల కోసం అధిక రేట్లు వసూలు చేస్తూ అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా నామమాత్రపు పనులు చేసుకుంటూ పోతున్న అధికారులను ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకునే విధంగా ప్రోత్సహించకుండా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యులతో కుమ్మక్కై వారి వద్ద కమిషన్లు తీసుకుంతున్నారని తీవ్ర విమర్శలు చేశారు. పాఠశాల యాజమాన్యాల బాగోగుల కోసం చర్యలు తీసుకుంటున్నారు తప్ప, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు చదువుకునే విధంగా ప్రోత్సాకరమైన పథకాలు అందించకుండా తూతూ మంత్రంగా పుస్తకాలు యూనిఫాంలో అందిస్తున్నామంటూ ప్రచారం చేసుకుంటున్నా ప్రభుత్వం ఇప్పటికైనా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకొని ప్రైవేటు పాఠశాలలో వసూలు చేస్తున్న అధిక ఫీజులపై, వారి అక్రమంగా వసూలు చేస్తున్న ఇతర ఫీజులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించి, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో అభ్యసించే విధంగా ప్రోత్సహించాలని మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పెద్దలు ప్రతిపక్ష



పెద్దలు పాఠశాల నడుపుకుంటూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేటు విద్యా సంస్థలకు అనుకూలంగా పనిచేస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## స్వర్ణగిరి దేవాలయ రహదారి

(మొదటి పేజీ తరువాయి)..






నల్లగొండ, సూర్యాపేట, జిల్లాలతోపాటు పొరుగున ఉన్న రంగారెడ్డి మేడ్చల్ జిల్లాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్ సొసైటీ భువనగిరి బాలుర ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ గంద్ర శ్రీకాంత్ తెలిపారు. అప్పట్లో ప్రముఖ కే.బి.ఆర్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం రామ్మోహన్ రెడ్డి తన కళాశాల విద్యార్థుల సౌలభ్యం కోసం ప్రైవేటు పట్టేదారుల భూములను కొనుగోలు చేసి ఎల్లమ్మ గుడి ముందు ఉన్న సర్వీస్ రోడ్డు నుండి తమ కళాశాల వరకు 20 ఫీట్ల రోడ్డు కనుగోలు చేసి ఏర్పాటు చేసుకున్నారు. తదనంతరం తన ఇంజనీరింగ్ కళాశాలను వ్యతిరేక ప్రాంతానికి మార్చుకున్నారు. నాటి నుండి నేటి వరకు గురుకులాల విద్యా సంస్థల సిబ్బంది విద్యార్థులు అన్నదాతలు ఈ రోడ్డును వాడుకునేవారు. అయితే ఈ గురుకులానికి భువనగిరి బస్టాండ్ ఎనిమిదిన్నర కిలోమీటర్ల దూరాలు ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతినెల తమ విద్యార్థులను పరామర్శించేందుకు ఆటోలపై, కాలినడకన వస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులుకు తమ గురుకుల పాఠశాల రోడ్డు గడ్డంగా స్వర్ణగిరి దేవాలయం యాజమాన్యం బారికేట్లతో దాన్ని మూసివేసి అనేక ఇబ్బందులు గురి చేస్తుందని, తమ ఉపాధ్యాయులు లెక్చరర్లు కూడా గురుకులానికి రాలేకపోతున్నారని ప్రిన్సిపాల్ శ్రీకాంత్ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. తాము అద్దెపై తీసుకున్న కేబీఆర్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ రోడ్డు అడ్డంగా బారిగేట్లు ఎలా పెడ్తారని, తమ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాటు గురుకులానికి సమీపంలోని భూముల అన్నదాతలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. అంతేగాక దేవాలయం డ్రైనేజీ నీళ్లు, టాయిలెట్ ఇతరేతర నీళ్లను కూడా తాము నడిచే రోడ్లపై వస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. బస్టాండ్ నుండి తమ గురుకుల పాఠశాలకు చూసేందుకు వస్తున్న తల్లిదండ్రులు రూ.400ల బాడుగ ఆటోలకు చెల్లించి వస్తున్నవారికి దారి మళ్ళించి వెళ్లిపోమని స్వర్ణగిరి దేవాలయం సెక్యూరిటీ సిబ్బంది ఇబ్బందులను గురి చేస్తున్నారని తెలిపారు. ఇదిలా ఉండగా హైదరాబాద్ చెందిన ప్రముఖ వస్త్రాల వ్యాపారి మానేపల్లి కుటుంబం పగిడిపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 61, 62 లోకల్ యున్న సీలింగ్ పట్టా భూములతో పాటు, సర్వే నెంబర్ 64, 71, 75, 76, 86, 100, 114, 126లలో కలిగి ఉన్న సుమారు 190 ఎకరాలను మానేపల్లి రామారావు, మారేపల్లి మురళీకృష్ణ, బృందావన్ డెవలపర్స్, ఎం.మురళీకృష్ణ మానేపల్లి చారిటబుల్ ట్రస్ట్, మానేపల్లి విజయలక్ష్మి, సాయి కృష్ణ ఫార్మా లాండ్స్‌ఆను పేర్లపై సుమారు 170 ఎకరాల భూములను గత 12 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి ఉండేది. కాగా వారు కొనుగోలు చేసిన భూములు హనుమకొండ హైదరాబాద్ జాతీయ రహదారి నుండి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. అప్పట్లో కేబీఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల సౌలభ్యం కోసం కొనుగోలు చేసి ఏర్పాటు చేసుకున్న కచ్చా రోడ్డు నుండి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో పాటు రైతులు వారి భూములకు నడిచిపోయేవారు. గత పది సంవత్సరాల క్రితం వస్త్రాల వ్యాపారులు వారి తల్లి కోరిక మేరకు నిర్మించి తలపెట్టిన దేవాలయం ఈ మధ్యకాలంలో పూర్తయింది. చిన్న జీయర్ స్వామి ఈ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ప్రాణ ప్రతిష్ట చేసి ప్రారంభించారు. అయితే మానేపల్లి కుటుంబం కొనుగోలు చేసిన భూములలో వెళ్లేందుకు, దేవాలయానికి ప్రధాన దారిని ఏర్పాటు చేసుకోకపోవడంతో కేబీఆర్ వాళ్లు నిర్మించుకున్న చిన్నక్క రోడ్డుపై గత కొంత రోజులుగా వేలాది వాహనాలు నిత్యం ప్రయాణం చేయటంతో పంట పొలాలకు పొల్యూషన్ ప్రమాదం పొంచి ఉండగా తెలంగాణ ప్రభుత్వ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది రాకపోకలకు అడ్డంగా చట్ట విరుద్ధంగా బారికేట్స్ నిర్మించడమే గాక సెక్యూరిటీ సిబ్బంది నియమించడంతో వారు దారిమళ్లించి భూమి గుండ్రంగా ఉన్నట్లు గురుకుల పాఠశాలలకు పొమ్మని హుకుం జారీ చేస్తున్నారని ప్రిన్సిపాల్‌తో పాటు దేవాలయానికి చుట్టుపక్కల ఉన్న పంట పొలాల రైతులు ఆ విద్యను వ్యక్తపరిస్తున్నారు. వంద రోజులలో దేవాలయానికి రూ.12 కోట్ల ఆదాయం పొందుతున్న మానేపల్లి వస్త్రాల వ్యాపారస్తులు తన దేవాలయానికి ఆయా రాష్ట్రాల నుండి వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌలభ్యం కోసం విశాలమైన సిసి రోడ్డును ఏర్పాటు చేసుకోవాలని విన్నవిస్తున్నారు. అంతేకాక ఇది రాష్ట్రాల నుండి శ్రీ శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ దర్శనానికి వస్తున్న లక్షలాదిమంది భక్తులకు సౌకర్యాలు కల్పించకుండా ప్రత్యేక పరిస్థితులలో వారి తల్లి కోరిక మేరకు నిర్మించిన దేవాలయం, ఆ మహామూర్తి కలలను సార్ధకం చేసిన వారు కావాలె వస్త్రాల వ్యాపారం లాగా దేవాలయాన్ని కూడా వ్యాపార దృక్పథంతో కలియుగదైవమైన వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని చూడరాదని భక్తులు కోరుతున్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, భువనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బోత్నాక్ ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, దళిత సంఘాల నాయకులైన బట్టు రామచంద్రయ్య, ఇతరులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు తో కలిసి స్వర్ణ గిరి దేవాలయానికి వచ్చే భక్తుల వాహనాలకు ప్రత్యేకంగా గిరి యాజమాన్యం రోడ్డును ఏర్పాటు చేసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయడమే గాక, ప్రైవేట్ రోడ్డు గడ్డంగా బారికేట్లు వేసి విద్యార్థులకు, విద్యార్థులు తల్లిదండ్రులకు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది పోకుండా సెక్యూరిటీ అడ్డుకుంటున్నారని వివరించారు. వారిపై విచారణ జరిపి చర్యలు చేపట్టాలని కొన్ని విషయం తెలిసిందే.

# గొత్తికోయల గ్రామంలో వైద్య శిబిరం



**చిన్నారులకు టీకాలు వేసిన వైద్యాధికారి నీ**

**అన్నపురెడ్డిపల్లి మండల వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక**

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ



చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న మంగళబోడు గ్రామంలో శనివారం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో ఉన్న వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను అందజేశారు. అలాగే జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి రక్తం నమూనాలు సేకరించి రక్త పరీక్షలు చేశారు. అలాగే గ్రామంలో ఉన్న చిన్నారులకు టీకాలు వేసారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి వైద్యాధికారిని మాట్లాడుతూ.. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు దరిచేరకుండా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు, మస్కిటో కాయిల్స్, ఉపయోగించాలన్నారు. ముఖ్యంగా వ్యక్తిగత శుభ్రత పాటించడం ద్వారా మనకు ఎలాంటి వ్యాధులు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది చేస్తారు ఎస్తేరు రాణి, హెచ్ఈఓ పి కృష్ణయ్య, ఎంపీయుఏఎఫ్ సీనియర్ టి సుశీల, ఎంపీహెచ్వో రాందాస్, ఆశా రాములమ్మ, 102 సిబ్బంది నాగరాజు గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066